ఆంధ్ర పత్రిక చందా వివరం

	విశాఖపట్నం	మద్రాసు
	రు. పై	రు. పై
సాధారణ దినములలో విక్రయం	0-08	—
ఆదివారపు సంచిక	0-13	—
ఒక నెల	2-65	2-75
3 నెలలు (ముందుగా చెల్లించిన వారికి)	7-75	8-00
6 నెలలు „ „	15-50	16-00
ఒక సంవత్సరం „ „	31-00	32-00

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 119

గురువారం 30-7-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

మీ ఆప్తులకు ఇవ్వండి
ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని క్రొత్త మార్పులు గమనించారా? మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు చదువదగిన వ్యాసములు, విశేషాలు చాలా ఉన్నాయి!!
తప్పకుండా వెంటనే చదవండి.

2 కోట్ల రూపాయల ఖరీదుకు బియ్యంకొనాలని ఆంధ్రప్రభుత్వ నిర్ణయం

అవసరమైన ధనం పూర్తిగా మంజూరు అయినట్లు మంత్రి బలరామరెడ్డి ప్రకటన

నిల్వల ప్రకటనకు కొత్త ఉత్తర్వు అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 29 :

రాష్ట్రంలో పంపిణీనిమిత్తం రు 2 కోట్ల విలువకు బియ్యం నిల్వలు కొనుగోలు చేయాలని మంత్రిమండలి నేడు నిశ్చయించింది.

వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి ఈ విషయాన్ని విలేఖరులకు తెలుపుతూ ఇదివరకే రు 1 కోటి ఇందుకు కేటాయించడమైనదని, ఇప్పుడు మరో రు 1 కోటి మంజూరు చేశామనీ చెప్పారు.

ప్రభుత్వం నేడు ఆంధ్రప్రదేశ్ ధాన్యం బియ్యం (ప్రకటన, స్వాధీనం) ఉత్తర్వును జారీచేసింది. ఇది వెంటనే అమలులోకి వచ్చింది. దీని ననుసరించి 25 క్వింటాల్స్ మించి బియ్యంగాని, 40క్వింటాల్స్, మించి వడ్లగాని వుంచుకున్న వర్తకులంతా తమ నిల్వల వివరాలు ప్రకటించాలి. దేశరక్షణ నిబంధనల క్రింద జారీఅయిన ఈ ఉత్తర్వును మంత్రిమండలి అమోదించింది.

విస్తృత పాఠంలో ఇందుకు సంబంధించిన పూర్తి గెజెట్ ఈ ఉత్తర్వు ప్రచురించబడిన మరుసటిరోజులోగా నిల్వవివరాలను నిర్ణీత అధికారికి తెలియజేయాలి. పైగా ప్రతి 15 రోజుకు ఒకసారి ఇలా ప్రకటించాలి. ఆ పారం గడువు ముగిసిన మూడురోజులలోగా తాలూకా సప్లయి అధికారికి లేదా సహాయఅధికారికి లేదా తహశీల్దారు లేక డిప్యూటీ తహశీల్దారుకు అందజేయబడాలి. జంటనగరాలలో అయితే జిల్లా కలెక్టరు లేదా ఆయన అనుమతి పొందిన అధికారికి సమర్పించాలి.



కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్.డి.ఓ.: డిప్యూటీ తహశీల్దారు, లేక తాలూకా సప్లయి అధికారి ఇచ్చే నోటీసు ననుసరించి ప్రతివర్తకుడు తనవద్దనుగల ధాన్యాన్ని, బియ్యాన్ని, కంట్రోలు ధరలకు ప్రభుత్వానికి అమ్మాలి.

జిల్లా కలెక్టర్ లేదా కమిషనర్ లేదా డి.ఎస్.ఓ.: అవసరమని తోస్తే ధాన్యాన్ని బియ్యంగా ఉత్తర్వులోని షరతులకు లోబడి మార్చవలసిందిగా వర్తకులను ఆదేశించవచ్చు.

ఈ ఉత్తర్వును వివిధంగా ఏ వ్యక్తి వుల్లంఘించినా దానిని విచారణచేసే న్యాయస్థానం గనుక నేనం బుజువైనట్లు భావిస్తే ఆ సరుకును–ప్యాకేజీలు, కవరింగులు సహా–ప్రభుత్వపరం చేస్తూ ఆదేశించవచ్చు.

సరుకు తనిఖీ, స్వాధీనం, తప్పుడులెఖ్ఖల బుకజనలకు సంబంధించిన అంశాలుకూడా ఈ ఉత్తర్వులో వున్నాయి.

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వం, అన్నత్రుల విద్యాలయాల, అనాథశరణాలయాల అధీనంలోవుండే సరుకుకు ఈ ఉత్తర్వు వర్తించదు,

పత్రికలకు ఈ ఉత్తర్వు ప్రతులను విడుదలచేస్తూ వ్యవసాయమంత్రి ఇలా అన్నారు.

"పది జిల్లాలలో జిల్లా సప్లయి అధికారులను ప్రభుత్వం నియమించివున్నది. పారం రోజులలో మిగతా 10 జిల్లాలలోకూడా నియమిస్తాం. ఒకటి రెండు రోజులలో కేంద్ర ప్రభుత్వం ధరలను నిర్ణయించవచ్చు. ఆగస్టు 1 నుంచి ఇవి అమలులోకి వస్తాయి. కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో ఈ ఉదయం బేగంపేట విమానాశ్రయంలో మాట్లాడాను సాయంత్రం ఆయనతో మళ్లీ సంభాషిస్తాను. కేంద్రం నిర్ణయించే ధరలకే వర్తకులవద్ద నుంచి సరుకును కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ కొనుగోళ్లు రు. 2 కోట్ల నిలువకు జరుగుతాయి. వౌక దుకాణాల ద్వారాను, చిల్లరవర్తకుల ద్వారాను బియ్యం అమ్మకం జరుగుతుంది గనుక ప్రజలు భయపడ నవసరంలేదు. రాష్ట్రంలో ప్రస్తుతం 614 వౌక దుకాణాలున్నవి. రాజధానిలోనే 250 వున్నాయి. వీటిల్లో కార్డుపద్ధతి ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నాం. ఈసరాసరి నెలకు రు 100 లోపు సంపాదన గలవారికి కుటుంబ కార్డులు ఇస్తారు. వారికి 10 నుంచి 14 కి.గ్రా. వరకు దేవన్లు ఇస్తారు. ఈ కార్డులు పొందగోరేవారి అర్హతలు నిర్ధారించడానికి మున్సిపల్ కౌన్సిలర్లు, శాసనసభ్యులు, ఎక్సిక్యూటివ్ సిబ్బంది, సహాయ సహకారాలతో ఆయా ప్రాంతాలలో జాబితాలు తయారు చేయబడుతాయి. చక్కెర, గోధుమ, అట్టా కూడా ఈ దుకాణాలలో అమ్ముతాయి.

"వంటనూనె, దొంగనిల్వలను, తనిఖీచేయడానికి ఆహారశాఖలో ఒక సి. ఐ. డి. విభాగం ఏర్పాటవుతుంది."

విజయవాడలో అక్కుళ్లు :

నిల్వలు తేల్చడంలో కలెక్టరు వైఫల్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 29 :

విజయవాడ పట్టణంలోని మిల్లర్లవద్దవున్న 'అక్కుళ్లు' బియ్యం నిల్వలను మదింపు వేసేందుకై కృష్ణా జిల్లా కలెక్టరు చేసిన తీవ్ర ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. తమంత తామే బియ్యం నిల్వలను మదింపు వేయవలసిందిగా తన క్రింది అధికారులను కలెక్టరు ఆదేశిస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది.

కలెక్టర్ గత సాయంత్రం మిల్లర్ల సమావేశంజరిపి, విజయవాడలోని ఆహార పరిస్థితిని గూర్చి చర్చించారు. పట్టణంలో ఆహార ధాన్యాల కొఱత ఫలితంగా ఏర్పడిన తీవ్రపరిస్థితి దృష్ట్యా, తమవద్దవున్న 'అక్కుళ్లు' బియ్యం నిల్వలను ప్రకటించవలసిందిగా మిల్లర్లకు కలెక్టరు విజ్ఞప్తిచేశారు.

తమవద్ద మొత్తం 5 వేల క్వింటాల్స్ వరకు మాత్రమే నిల్వలువున్నాయనికొందరు మిల్లర్లు ప్రకటించే సరికి కలెక్టర్ దిగ్భ్రమ చెందారనికూడా తెలుస్తున్నది. ఒక్కొక్కరి వద్ద 300–400 క్వింటాల్స్ వరకు అక్కుళ్ల బియ్యం నిల్వవున్నాయని మిల్లర్లలోనుండి తెలియజేసి వున్నారట. సమావేశంలో కొందరు మిల్లర్లుచేసిన ప్రకటనకు విరుద్ధముగా ఇది వున్నది.

తన విజ్ఞప్తిమేరకు సరుకు నిల్వలను ప్రకటించకపోతే, నిజంగా ఎంతసరుకు నిల్వవున్నదో స్పష్టంగా తెలుసుకొనేందుకు కఠినచర్యలు తీసుకుంటానని కలెక్టరు హెచ్చరించినప్పటికీ, మిల్లర్లు తమవద్ద నిజంగావున్న నిల్వసరుకు ఎంతో వెల్లడించలేదు.

సబ్–కలెక్టరుచే జారీచేయబడిన నోటీసుల్లో, క్వింటాల్ రు 58 ల చొప్పున 'అక్కుళ్ళు' బియ్యం చిల్లర వ్యాపారులకు విక్రయించేందుకు మిల్లర్లు, టోకువ్యాపారులు అంగీకరించారు. దినానికి తలసరి 5 కిలోల రేటు కొన్నవారికి 1 కి 60 పైసల ధరతో బియ్యం నిల్వలను 105 వౌకరి దుకాణాలద్వారా వాడకందారులకు విక్రయించడం జరుగుతుంది ఒక్కొక్క వౌకరి దుకాణానికి రోజుకు 4 క్వింటాల్స్ బియ్యం సరఫరాచేయడము జరుగుతుంది. ఇందుకు తోడుగా, విజయవాడ సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్స్ నిర్వహిస్తున్న 16 డిపోలుకూడా సబ్సిడీ బియ్యం విక్రయిస్తాయి.

కృష్చేవ్‌తో ఫ్రాంట్ సమావేశం

మాస్కో, జులై 29: ఏకరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఇవాళ సోవియట్ ప్రధాని శ్రీ కృష్చేవ్‌ను కలుసుకున్నారు.

ఈసంగతి ఇవాళ టాస్‌వార్త సంస్థ వెల్లడించింది.

అంతర్జాతీయ ఉథాంట్ సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోతో మాట్లాడారు.

థాంట్ కృష్చేవ్‌ను కలుసుకున్నప్పుడు సమితి ఉప ప్రధానకార్యదర్శి సుస్లాల్ తదితర అధికారులు కూడా హాజరుగా ఉన్నారు.



పార్లమెంటు లో కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం సమావేశం మొన్న 27–వ జరిగినప్పుడు ప్రధాని (శ్రీ శాస్త్రి) అధ్యక్షత వహించారు. లంటు లో జరిగిన కామన్వెల్త్ ప్రధానులసభ వివరాలు చర్చించిన ఈ సమావేశానికి శ్రీమతి ఇందిరాగాంధి, కృష్ణమాచారి ప్రభృతులు హాజరైనారు.

బోనస్ సంఘం సిఫార్సులపై ఆట్టే ఆలస్యం కాకుండా నిర్ణయం

మంత్రి శ్రీ సంజీవయ్య హామీ: 22 వ భారత కార్మిక మహాసభలో ప్రసంగం

బెంగుళూరు, జులై 29 :

బోనసు కమిషన్ సిఫార్సులపై ప్రభుత్వం నిర్ణయానికి రావడంలో ఆట్టే ఆలస్యం జరగదని కేంద్ర ఉద్యోగ, కార్మిక శాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్య హామీ యిచ్చారు. అయితే, ఆర్థికవ్యవస్థకు సంబంధించిన చాలా అంశాలపై దీని ప్రభావము వుంటుంది గనుక తొందరపాటుతో ఒక నిర్ణయానికి రావడం సాధ్యంకాదనికూడా ఆయన విశదం చేశారు.

నేడిక్కడ 22 వ భారత కార్మిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ, కార్మిక రంగంలోని మిత్రులు పనులు ఆగిపోయేట్లు చేయబూనుకోవడాలను మానుకోవాలని, యజమానులు కూడా కార్మికులకు సదా న్యాయము చేకూర్చేటు నిజమైన క్రమశిక్షణా భావంతో వ్యవహరించాలనీ శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

భారత కార్మిక సమావేశం నేడు ఇచ్చట శ్రీ సంజీవయ్య అధ్యక్షతను ప్రారంభమైంది. ఇది రెండురోజులపాటు జరుగుతుంది. మైసూరు కార్మికమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు సభకువచ్చిన ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప సమావేశాన్ని ప్రారంభించారు. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దానప్పకూడా ఈ సభకు హాజరైనారు.

సభవారు ముందు శ్రీ నెహ్రూ మృతికి గాఢసంతాపాన్ని తెలుపుతూ తీర్మానంచేశారు. శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించారు. కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య స్వయంగా ఈ తీర్మానాన్ని సభముందు ప్రతిపాదించారు. ఈ తీర్మానం ద్వారా సభవారు కీ. శే. శ్రీ నెహ్రూ ఆశయాలలో, లక్ష్యాలలో తమకుగల విశ్వాసాన్ని ప్రకటించారు.

సభకు వచ్చిన ప్రతినిధులు, సభ్యులు అంతా శ్రీ నెహ్రూ స్మృతిపట్ల గౌరవాన్ని చూపుతూ రెండు నిమిషాలపాటు మౌనంగా నిలబడ్డారు.

ప్రస్తుత పరిస్థితులలో ఆందోళనాత్మకమైన వైఖరి సమస్యల పరిష్కారానికి దోహదం కాజాలదన్న స్వర్గీయ నెహ్రూ హెచ్చరికను పునరుద్ఘాటించారు.

ఈసందర్భంలో ఆయనధరలవ్యవహారాన్నిగురించిన ప్రశక్తితెచ్చి, ధరల పెరుగుదల కార్మికులకు చాలా ఇబ్బందులను కల్గిస్తున్నదని, ఇందువల్ల వారి జీవితం కష్టమవుతున్నదనీ, అయితే కేంద్ర ప్రభుత్వము ఇప్పుడు ఈ సమస్యను పరిష్కరించడాన్ని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నదనీ చెప్పారు.

"ధరల పెరుగుదలవల్ల కల్గిన నిస్పృహతో నిరాశాభావంతో కార్మికులు ఎటువంటి నష్టానికైనా చెనిబెగ్గే అవకాశము ఉంది. కాని ఈ సమస్య సాధారణమైన పరిష్కార మార్గాలవల్ల సాధ్యమైనవచ్చే విషయంకాదు. కోపంతోను భయోత్పాతముతోను పనిచేస్తే ఈ సమస్యనుంచి బయట పడలేము. ఈ ధరల సమస్య అందరినీ బాధ పెడుతున్నది. ప్రభుత్వము దీన్నిగూర్చి గట్టిగా ఆలోచిస్తున్నది. అయితే ఈ సమస్య తేలికగా పరిష్కారమయేదికాదు" అని ఆయన అన్నారు.

శ్రీ సంజీవయ్య ఇంకా ఇలా అన్నారు : "మహాసభలో ఉభయ పక్షాలకు చెందిన బాధ్యతగల నాయకులు వెల్లడించే అభిప్రాయాల ప్రభావము ప్రభుత్వ విధానంపై ఉంటుంది. ఆగ్రహ నిస్పృహలకు లోనుకాకుండా మనలను ఈ కష్ట సమయంనుండి గట్టెక్కించే, ఆచరణ సాధ్యమైన చర్యలను సూచిద్దాము.

స్వర్గీయ నెహ్రూ కార్మికులకిచ్చిన తుది సందేశములో ఇలా పేర్కొన్నారు : "నేడు భారత్ కష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నది. ఈ సమస్యపట్ల వ్యవస్థీకృత కార్మికోద్యమము సక్రమంగా వ్యవహరించటము అవసరము. ఈ పరిస్థితులలో పట్టి

(2–వ పేజీ చూడుడు)

నాల్గవ ప్రణాళికలో భారతదేశం విదేశీద్రవ్యపు అవసరాలు

త్వరలోనే ప్రపంచబ్యాంకు పరిశీలన

న్యూఢిల్లీ, జులై 29 :

భారతదేశం ఆర్థిక అవసరాలు ఏమో పరిశీలించేందుకుగాను ప్రపంచ బ్యాంకు "వివేకులబృందాన్ని" ఒకదాన్ని త్వరలో భారత్‌కు పంపాలని ఆలోచన చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

భారతదేశపు చతుర్థ పంచవర్ష ప్రణాళిక వ్యయాపం ఎట్లా వుంటుందో, అందుకోసం ప్రపంచబ్యాంకు సవుణులు నిరీక్షిస్తున్నారు. అప్పుడుగని వారి ఆ ప్రణాళిక ఆశిస్తున్న లక్ష్యాలు, వాటిని నిర్వహించడానికి కావలసిన విదేశీద్రవ్యపు అవసరాలు ఏమిటో అవగతం కావు.

ఈ లోగా ప్రపంచ బ్యాంకుని పుణులు ప్రణాళిక సంఘం అందజేసిన కార్యబృందాల నివేదికలను పరిశీలన నిమగ్నులవుతున్నారు.

ప్రపంచబ్యాంకు సమావేశం పెట్టేం బదులో టోక్యోలో జరుగుతోంది. అందువల్ల ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు ఆ సమావేశం కోసం టోక్యోకు పోయేప్పుడో, లేక అక్కడి నుంచి వాషింగ్టన్‌కు వెళ్ళేప్పుడో ఢిల్లీలో దిగుతారు. అయన్ను ఢిల్లీకి రావలసిందిగా భారత ఆర్థికమంత్రి ఆహ్వానించి వున్నారు.

ఆ సందర్భంలో భారతదేశం ఆర్థిక సమస్యలను గురించేకాక, విదేశీ సహాయం, ఇతర దేశాలకు బాకీలకు నెయ్యవలసివున్న వడ్డీలు మొదలైన సమస్యలుగూడా చర్చకు రాగలవని తెలుస్తున్నది.

పూర్వంచేసిన బాకీలను భారతదేశం తీరేందుకు ఏటేటా తిరిగి అప్పులు ఇవ్వాలని, బహుశా అమెరికా, ఇతర ఋణదాతలను కోరవచ్చునని వారు అట్లా చేసేందుకు ఒప్పించవచ్చునని తెలుస్తున్నది. (నాఫెవ్)

13 లక్షల వ్యయంతో గుంటూరుకువసతులు

అక్టోబరులో ఎ. ఐ. సి. సి. సభకు అనువుగా అధికార సన్నాహాలు

(స్వకీయ విలేఖరి) గుంటూరు, జులై 29 :

గుంటూరు పట్టణంలో రోడ్లు వెడల్పుచేయడానికి, కాలిబాటలు వేయడానికి, ప్రధాన వీధులలో ఎక్కువ కాంతివంతమైన విద్యుద్దీపాలు వేయడానికి 13 లక్షల రూపాయలకు పైగా ఖర్చుచేయనున్నారు. ఇందులో 7½ లక్షలు పి. డబ్ల్యు. డి. శాఖవారు వ్యయవరుస్తారు.

పురపాలక సంఘం రోడ్లు, లైట్లు మొదలగు అభివృద్ధి పనులకుగాను 12 లక్షలరూపాయలు ఇవ్వించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ పురపాలక సంఘంవారు తీర్మానించారు.ఇదివరలో పురపాలక బడ్జెట్టులో సమాదుచేయబడినఖర్చు కాక ఇప్పుడీ ఖర్చును ప్రత్యేకంగా ఉద్దేశించారు.

అక్టోబరు నెలలో గుంటూరు పట్టణంలో అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశం జరుగుతుంది. ఇప్పుడు తలపెట్టిన అదనపు ఖర్చు ఆ సందర్భంలోనే అని అధికారవర్గాలు అనకపోయినా, ఇది అందుకే అన్నది అందరికీ తెలిసినదే. పురపాలక సంఘంవారు చేసే ఎక్కువ ఖర్చు స్టేడియంలో వసతులు కల్పించడంకోసం అని చెప్పబడుతూ వుంది. స్టేడియం గ్రౌండ్లలోనే కాంగ్రెసుసంఘ సమావేశం కూడా జరుగుతుంది.

పురపాలక సంఘ సమావేశంలో పట్టణంలో అదనపు వసతుల సమస్య చర్చకు వచ్చినప్పుడు పి. డబ్లు, డి. వారు పి ఏ రోడ్లు అభివృద్ధి చేయడానికి ఖర్చుపెడతారో, పురపాలక సంఘం వారు ఏ పనులు చేస్తారో వివరించబడింది. అధ్యక్షులు శ్రీ హనుమయ్యగారు ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రభుత్వంవారు అరులక్షల రూపాయలనైనా మంజూరు చేయగలరనే తన విశ్వాసాన్ని ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు కసు పర్తి నాగయ్య, కె. మల్లయలింగం (జంగారెడ్డి వర్గం)గారు ప్రసంగిస్తూ గుంటూరు పట్టణం సుందరంగా అభివృద్ధికావడం అందరూ హర్షించే విషయమేకాని, గుంటూరులో అనేకప్రాంతాలు రోడ్లు, లైట్లు, నీటి సదుపాయాలులేకుండా వున్నాయని, వాటన్నిటిని అభివృద్ధి చేసుకొనడానికి ఇదొక చక్కని అవకాశమని, ప్రభుత్వంనుంచి అన్నిరకాల మంజూరులు పొందడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

సమావేశ ప్రారంభంలో విషయపేకరణకుగాను సభ్యులు కొన్నిప్రశ్నలు వేయడం, వాటికి అధ్యక్షులు, అధికారులు తగిన సమాధానం చెప్పడం ఒక సాంప్రదాయంగా వెలకొన్నారు. ఈ సందర్భంలో శ్రీయుతులు చావలి సూర్యనారాయణ, వై. తిరువతయ్య, ఎస్. అంకమ్మగారిలు పన్నులు, టౌనుప్లానింగ్, విద్యాశాఖలను తీవ్రంగా విమర్శించారు. కమీషనర్ శ్రీ బషీర్ అహమ్మద్ తగురీతిని సమాధానం చెప్పారు.

పురపాలక సంఘ సూతనసభవారికు ఆంధ్రరత్న మున్సిపల్ బిల్డింగ్సు అని నామకరణం చేయటానికి తీర్మానిస్తూ ఆపేరు సూచించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి తమ కృతజ్ఞత చెప్పారు. కౌన్సిలుహాలులో ఆంధ్రరత్న రుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి తైలవర్ణ చిత్రాన్ని ఆ విద్యుదింపుటకు తీర్మానించారు. కొందరు సభ్యులు ఆయన విగ్రహాన్నికూడా ప్రతిష్ఠించాలని కోరారు.

లాల్‌పురం, కొర్నేపాడు గ్రామములకు గుంటూరు నీటిస్కీముద్వారా మంచినీటి సరఫరా చేయుటకు ప్రభుత్వంవారు రు 1,71,000 ల పథకం తయారుచేశారు. ఆ స్కీమును కౌన్సిలువారు ఆమోదిస్తూ పట్టణంలో యింకా అనేకప్రాంతాలకు నీటి సౌకర్యం కలిగించవలసిన అవసరం కలదుకాన అందుకు ప్రభుత్వంవారికి ఒక లక్షరూపాయలు మంజూరు చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

శ్రీ వై. తిరువతయ్యగారు గ్రామీణ ప్రాంతాలకు నీటిసౌకర్యం కలిగించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని పట్టణప్రజల అవసరములతీరకుండా గ్రామాలకు గుంటూరు స్కీములోనుండి నీరు సప్లయి చేయటం గుంటూరు పౌరులకు అన్యాయం చేయడమే అని విమర్శించారు.

ఆంధ్ర హైకోర్టు గుంటూరుపట్టణం వచ్చిన సందర్భంలో నీటిసరఫరా విస్తరణ నిమిత్తం ప్రభుత్వంవారు ఖర్చుపెట్టిన రు 1,90,650–31 లను పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంటువారికి వెంటనే బిల్లించవలసిందిగా వచ్చిన గవర్నమెంటు మెమొరాండంను కౌన్సిలువారు చర్చించి యీ ఖర్చు పురపాలక సంఘమునకు సంబంధములేదని, పురపాలక సంఘమును సంప్రదించి ఖర్చుచేసినది కాదని అందువల్ల మాఫీచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.(ప్రభుత్వానికి సమర్పించుటానికి ఒక రాయబార వర్తమాన్ని నియమిస్తూ తీర్మానించారు. ఈనియమం పూర్వపు కౌన్సిళ్లలోకూడా రెండుమూడుసార్లయములు చర్చకువచ్చి పురపాలక సంఘమువారు యీ ఖర్చు తాము భరించవలసిన అవసరములేదని, అందువల్ల ప్రభుత్వము పునరాలోచనచేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు. అలా పునరాలోచన చేయనంచిన అవసరమేమీలేదని పురపాలకసంఘంవారు వెంటనే చెల్లించనలయునని ఇప్పుడు ప్రభుత్వంవారు మెమొరాండం పంపారు.

చైనాలో సైనిక శిబిరాలు: అందరికీ సైనిక శిక్షణ

—ఇజ్వెస్టియా వెలడి

మాస్కో, జులై 29 :

చైనాలో ప్రస్తుతం ప్రజలందరినీ సైనికులుగా మార్చటం జరుగుతున్నదని తన పెకింగ్ విలేఖరి వార్త పంపినట్లు రష్యా ప్రభుత్వ వార్తాపత్రిక 'ఇజ్వెస్టియా' ప్రకటించింది.

చైనా జనాభాకు సైనికశిక్షణ యివ్వటానికి 'సైనిక శిబిరాలు' నెలకొల్పాలని చైనా సైన్యం తాలూకు రాజకీయనాయకులు–సర్వసిబ్బంది డిక్రీని జారీచేసినట్టు ఈ వార్తాపత్రిక తెలియచేసింది. ఆ విలేఖరి ఇంకా ఈ వివరాలను తెలియచేశారు. ఈ శిబిరాలలో అనేక మంది కార్మికులకు ఉద్యోగులకు విద్యార్థులకు శిక్షణయిస్తారు. సైనిక శిక్షణతోపాటు వారు ప్రజావిముక్తి సేనయొక్క స్వభావాన్ని జీర్ణించుకునేటంతగా, వారికి 'సరియైన రాజకీయపు పునాదు'ను గూర్చి నేర్పుతారు.

ప్రాథమిక పాఠశాలల్లో కూడా సాయుధ బలాల మాదిరిలో ఒక సంస్థ ఏర్పాటు కావాలని, క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించే నినాదాలతో కాగితాలను అంటించారు. మావోసేటుంగ్ వ్రాసిన ఒక పద్యం ఆధారంగా చైనా వార్తాపత్రికలు 'చైనా స్త్రీలకు చక్కని దుస్తులమీద మమకారం లేదు. వారికి అయుధాలంటేనే ఇష్టం" అని వినాదం చేస్తున్నాయి. ఈ వినాదంతోపాటు చైనా స్త్రీలు రైఫిళ్ళు, మరతుపాకులు, పిస్తోళ్ళు ప్రేలుతున్న చిత్రాలను కూడా వేశారు.

లావోస్‌లో భారత వైద్యబృందం సేవ

న్యూఢిల్లీ, జులై 29 : లావోస్‌లోని భారత వైద్యబృందం జూన్ నెలనుండి ఇప్పటివరకు 20,397 మంది రోగులకు చికిత్స చేసిందని, అందులో శస్త్రచికిత్సలు పొందినవారు 2,152 మంది అని ఇక్కడకు చేరిన వర్తమానం తెలుపుతున్నది.

మందులు కొత్తసరకు రావటంతో వియంతియేన్, పాక్సేన్ పరిసర ప్రాంతాలకు సంచారక వైద్యదళాలను పంపించారని సందేశం తెల్పుతున్నది. భారతబృందానికి పాక్సేన్‌లో రోగులను ఆస్పత్రిలో చేర్చుకుని చికిత్సచేసే శాశ్వతఆస్పత్రి ఒకటి ఉన్నది, వియ్‌దియా థాట్‌లుంగ్, వాట్ నాంగ్ వధాంగ్‌ల్లో కొంతమేరకు శాశ్వతమైన డిస్పెన్సరీలు ఉన్నాయి.

స్థానిక సాధనసంపత్తితో చికిత్స చేయలేనటువంటి కఠినమైన రోగాలతో బాధపడుతున్న రోగులను ఆస్పత్రిలో చేర్చుకుని చికిత్సచేసే నిమిత్తం ఒక కొత్త ఆస్పత్రిని స్థాపించటంలో సాయపడవలసిందిగా వియంతియేన్ ప్రభుత్వం భారతబృందాన్ని కోరింది. ఇందుకు భారతబృందం చర్యలు తీసుకుంటున్నది. కొత్తఆస్పత్రి త్వరలో పనిచేయటం ప్రారంభిస్తుందని భావిస్తున్నారు.

కృష్ణా గోదావరి గర్భాల్లో బంగారం

న్యూఢిల్లీ, జులై 29 :

కృష్ణా గోదావరి నదీగర్భాలలో బంగారపు ఖనిజం పుష్కలంగా పేరుకొని వున్నట్లు ఇటీవల భారతదేశంలోని ప్రధానమైన నదులను సర్వే చేసిన సందర్భంలో బయటపడింది.

ఇట్లాగే మహానది, గంగా, గోమతి నదులలోగూడా బంగారం పేరుకు వున్నట్లు ఈ సర్వే ఫలితాలవల్ల తేలింది. దేశంలో మొత్తం మీద 15 పెద్దనదులలో ఇట్లా నదీగర్భాలలో బంగారం వున్నట్లు తెలుస్తున్నది.

ఈ నదులలో సర్వే ఒక్కచోటగాక, బహుస్థానాలలో జరిగింది! ఈ అన్నిచోట్ల నదీగర్భాలలో బంగారపు రజం కన్పించింది.

బ్రహ్మపుత్రా నదీగర్భంలో వున్నంత బంగారం మర్కెడాలేదు.

* వర్గ ప్రకటనలు *

హోమియోపతి

గవర్నమెంటు రిజిస్టర్డ్ హోమియో డిప్లొమాలను పొందుటకు సదవకాశము ప్రాస్పెక్టస్ 50 నయా పై. శ్రీ నారసింహ హోమియో డిస్పెన్సరీ, ఉప్లిపాలెం, గుంటూరు జిల్లా.

కావలెను

నెలకు 120 రూ॥ నుండి 220 రూ॥ జీతములుగల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, ఆఫీస్టెంటుస్టేషనుమాస్టర్లుగను, P.U.C. H.S.C; S.S.L.C; and Matric Pass or failed (boys&girls) శిక్షణ పొందుటకువలెను. 1రు. M.O పంపినప్రాస్పెక్టస్ అప్లికేషన్ పారంపంపబడును. Principal B.T. & T.T. College, Brodipet, Guntur-2. (Regd. by Govt

అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు.

టెండరు నోటీసు

No. AA1-4876/64 Date 29-7-64

ఈ క్రింద తెల్పిన పనులకు సీలువేయబడిన టెండర్లు 'రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు' వారిచే 18-8-64 తేదీ సా॥ 4 గం॥ వరకు తీసికొనబడును. టెండ్రాళ్ళు మరియు వివరములకు వాని ఖరీదుకుగాను ఒక్కొక్క పనికి రు. 5/-లను దరఖాస్తుతో పంపి, రిజిస్ట్రారువారిండి పొందవచ్చును.

టెక్నాలజీ శాఖలో విద్యార్థులకు వసతులు కల్పించుట:
1. కేంటీన్ (టక్ షాపు)
2. డిస్పెన్సరీ
3. ఎస్. సి. సి. బ్లాకు
4. సైకిలు షెడ్
} నిర్మించుట.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిస్ట్రారు. (ఎకౌంట్సు)
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

విశాఖపట్టణం పోర్టు

టెండరు నోటీసు

"స్టాకర్‌బాట పొడవున కఱ్ఱ కాలిబాటలు యేర్పాటు చేయుటకు" అనుభవంగల కంట్రాక్టర్లవద్దనుండి నిర్ణీత ఫారములో సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ యింజినీర్, విశాఖపట్టణం పోర్టు వారిచే 1964 ఆగస్టు 14వ తేదీ శుక్రవారం మ॥ 12 గంటలవరకు చేరునట్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 12-30 గంటల తర్వాత టెండర్ కమిటీవారిచే హాజరయిన టెండరు దార్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు టెండరు పెట్టు ఒకటికి రు. 2/- (రెండు రూపాయలు మాత్రం) వంతున చీఫ్ అకౌంటెంటు (పోర్టు) వారికి ఆఫీసు పనిచేయు దినములలో యేవైనా రొఱంగా తెల్పించి పొందిన రసీదును ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, విశాఖపట్టణం పోర్టువారికి దరఖాస్తుతోపాటు జతపరచి పంపి పొందవచ్చును.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క పెట్టుకు రు. 2/- (రెండు రూపాయలు మాత్రం) స్టాకింగు మరియు పోస్టు ఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తం: 27,700/-.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్.

శ్రీ పద్మావతీ స్త్రీల కళాశాల హాస్టలు, తిరుపతి.

కావలెను

శ్రీ పద్మావతి స్త్రీల కళాశాల హాస్టలుకు మూడవ టెండరుగా వెలకు రు. 100/-లు స్థిరమైన జీతము, ఉచిత భోజనవసతులతో పనిచేయుటకు దరఖాస్తులు స్త్రీ అభ్యర్థుల నుండి మాత్రమే కోరబడుచున్నవి. ఆమెకు 30 సంవత్సరములకుపైగా వయస్సు ఉండవలెను. అభ్యర్థికి హాస్టళ్ళు లేక కేంటీన్లను నిర్వహించుటయందు మంచి అనుభవము ఉండవలెను. దరఖాస్తులు ఈ క్రింద సంతకము చేసిన వారికి 15-8-64 తేదీనగాని, అంతకు ముందుగానగాని చేరవలెను అభ్యర్థులు ఒక యింటర్వ్యూకు తమ స్వంత ఖర్చులపై వచ్చుటకు సంసిద్ధులై యుండవలెను.

(సం) కె. రాజేశ్వరీమూర్తి,
వార్డెన్.

ప్రకటన

దిగువ షెడ్యూలులో పేర్కొనబడిన ప్రాంతంలో 1964 ఆగస్టు 6, 20, సెప్టెంబర్ 3, 17, అక్టోబరు 1, 15 వ తేదీలలో ఉదయం 8 గంటలనుంచి 11 గంటలవరకు మ॥ 1 గంటనుంచి సా॥ 4 గంటలవరకు సముద్రంవైపు ఫిరంగికాల్పులు అభ్యాసం జరపడానికి, 1949 వ సం॥ రపు సముద్రంవైపు ఫిరంగి కాల్పుల అభ్యాసచట్టం (1949వ సం॥పు 8 వ కేంద్రచట్టం) 3 వ సెక్షనులోని (1) వ సబ్-సెక్షను సంక్రమించబడ్డ అధికారాలను పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఇందుమూలముగా అధికారం ఇస్తున్నారు.

షెడ్యూలు

ఫిరంగి కాల్పుల అభ్యాసం జరుపతలించబడిన సముద్రప్రాంతం భాగం, దానికి ఆనుకొనివున్న తీరప్రాంతం.

(ఎ) భూప్రాంతం:
విశాఖపట్నం-2 మహారాణిపేట వద్ద కోస్తా బ్యాటరీ లోపలగల భూప్రదేశం యావత్తూ.

(బి) సముద్రప్రాంతం:
పశ్చిమాన: విశాఖపట్నం బ్యాటరీ వద్ద 17° 42' 03" అక్షాంశ, 83°, 18' 24" రేఖాంశల సంగమ బిందువు నుండి వైఋతి దిశగా 17° 41' 30' అక్షాంశ, 83° 18' 07" రేఖాంశల సంగమ బిందువువరకు గీసిన సరళరేఖచే ఏర్పడినది.
దక్షిణాన: 17° 41' 30" అక్షాంశ, 83° 18' 07" రేఖాంశల సంగమ బిందువునుంచి దక్షిణదిశగా 17° 30' 30" అక్షాంశ, 83° 18' 07" రేఖాంశల సంగమ బిందువువరకు గీసిన సరళరేఖచే ఏర్పడినది.
తూర్పున: 17° 30' 30" అక్షాంశ, 83° 18' 07" రేఖాంశల సంగమ బిందువునుండి ఈశాన్యదిశగా 17° 34' 04" అక్షాంశ, 83° 30' 18" రేఖాంశల సంగమ బిందువువరకు గీసిన సరళరేఖచే ఏర్పడినది.
ఉత్తరాన:-17° 34' 04" అక్షాంశ, 83° 30' 18" రేఖాంశల సంగమ బిందువునుంచి ఉత్తరదిశగా 17° 46' 54" అక్షాంశ, 83° 32' 04" రేఖాంశల సంగమ బిందువు వరకు గీసిన సరళరేఖచే ఏర్పడినది.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు పేరిట ఆయన ఉత్తర్వులతో)
సయ్యద్ హాషిమ్ అలీ,
ప్రభుత్వ ఉపకార్యదర్శి.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘము, ఆంధ్రప్రదేశ్
10-2-2, ఎ. సి. గార్డ్సు, హైదరాబాద్

స్వచ్ఛంద సంక్షేమ సంస్థలకు ధన సహాయము

ఈ క్రింద పేర్కొనబడిన సంక్షేమ కార్యక్రమముల నిర్వహించు స్వచ్ఛందసంస్థలు ధనసహాయముకొరకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును: (1) స్త్రీలు (2) పిల్లలు (3) వికలాంగులు (4) జైళ్ళనుండి, తదితర శరణాలయములనుండి విడుదలైనవారు (5) ముదుసలులు (6) కుష్ఠు, క్షయవ్యాధులనుండి కోలుకొన్నవారు (7) ఆస్పత్రులలోనున్న రోగులు.

దరఖాస్తు చేయు సంస్థ ఈ క్రింది నిబంధనల కనుగుణముగ నుండవలెను.

(1) సంస్థ రిజిష్టరు అయియుండవలెను, లేనిచో ఏదేని రిజిస్టర్డు సంస్థయొక్క కొఱకై యుండవలెను.

(2) ఒక నిబంధనావళి, దానిప్రకారము ఏర్పఱుపబడిన కార్యనిర్వాహకవర్గము కలిగి యుండవలెను.

(3) అన్నికులములు, వర్గములు, మతములవారికి సంస్థయందు ప్రవేశముండవలెను.
(4) సంస్థ పేరిట బాంకులో అకౌంటు ఉండవలయును.
(5) సంస్థ సక్రమముగా లెక్కలు వ్రాయుచుండవలెను.
(6) సంస్థ స్థాపించబడి కనీసము ఒక ఏడాది అయియుండవలయును.

II. గ్రాంటు ఈ క్రింది అంశములకై యివ్వబడును

(1) సంస్థయొక్క కార్యక్రమముల అభివృద్ధి విస్తరణకొఱకు.
(2) సంస్థయొక్క సేవాకార్యక్రమములను పటిష్టముచేసి వృద్ధిచేయుటకు.
(3) భవననిర్మాణమునకు లేక ఉన్నభవనములకు మార్పు, చేర్పుల కొఱకు;

ఈ అంశములన్నియు వివరముగా తెలియజేయు పుస్తకములు ఇంగ్లీషులో మా కార్యాలయములో లభించును. కోరినవారికి పంపబడును.

దరఖాస్తుచేయు విధానము

దరఖాస్తులు నిర్ణీతమైన ఫారములపై ఉండవలయును. ఫారము రెండుభాగములలో నున్నది.

పార్టు "ఎ" – అన్నిసంస్థలు పూర్తిచేయవలయును.

పార్టు "బి" – ఇది మూడురకములు: (1) శరణాలయములు మున్నగు వసతిగృహములు (Residential) (2) ఇతర కార్యక్రమములు (Non-Residential) (3) భవన నిర్మాణము ఆయా సంస్థలు ఎందుకొఱకై గ్రాంటు కోరుచున్నారో, అందుకు సంబంధించిన "బి" పార్టు పూర్తిచేయవలెను.

ఈ రెండుభాగములు, ఒక నిర్ణీత లేఖ – ఈ మూడుకలసినదే పరిపూర్ణమైన దరఖాస్తు. ఇవన్నియు పై కార్యాలయమునకు వ్రాసి తెప్పించుకోవచ్చును. పార్టు "బి" వీరకము కావలసినది స్పష్టముగా వ్రాయవలెను.

నిర్ణీత లేఖ, రెండు దరఖాస్తు ఫారములు, మిగిలిన కాగితములు కూడ రెండేసి కాపీల చొప్పున జతపఱచి, మా కార్యాలయమునకు, ఆగస్టు 31 వ తేదీనాటికి చేరునట్లు పంపవలయును.

నిర్ణీత లేఖ యొక్క కాపీ మాత్రమే కేంద్ర సాంఘిక సంక్షేమ సమితి, జీవన్‌దీప్ బిల్డింగ్స్, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీకి పంపవలెను.

(సం) వి. శ్యామలాదేవి, అధ్యక్షురాలు.

ప్రపంచ యుద్ధాల్లో పని చేసినవారికి భూములు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27 : మొదటి ప్రపంచయుద్ధం, రెండవ ప్రపంచయుద్ధంలో పనిచేసియున్న మాజీ సైనికులకుకూడా భూములను కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. జాగ్రత్తగా ఆలోచించిన మీదట ప్రభుత్వం ఈ మాజీ సైనికుల వద్దనుండి దరఖాస్తులు చేరవలసిన గడువులోగా సమ్మా పాటించరాదనికూడా నిర్ణయించింది.

వారు సమయంలో దరఖాస్తులు పెట్టుకోక పోయి ఉంటే వారు మామూలు దరఖాస్తు నిబంధనల క్రింద దరఖాస్తుపెట్టి చూసుకోవాలి. పాత కేసులను మళ్ళా తెరుచుట లేదని తమ ముందున్న దరఖాస్తులనే మామూలుగా పరిశీలించి, నిబంధనల ప్రకారం వారికి భూములను కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇంతవరకు భూముల కేటాయింపుపై ఉన్న సార్వత్రిక ఆంక్షను సడలించినట్టు భావించాలి. రెండు ప్రపంచ యుద్ధాల్లో పనిచేసిన మాజీ సైనికులకు భూముల పంపిణీ విషయంలో రాజకీయ బాధితులు, హరిజనులు, గిరిజనుల తర్వాత ప్రాధాన్యత నివ్వాలనికూడా ప్రభుత్వం ఆదేశించింది.

పట్టభద్రులైన టీచర్లు: శిక్షణ సదుపాయాలు

చాలినంతగా లేవని విద్యాశాఖకు విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27 : పట్టభద్రులైన ఉపాధ్యాయుల శిక్షణకు చాలినన్ని ఏర్పాట్లులేని విషయమై రాష్ట్ర ఉపాధ్యాయుల సమాఖ్య విద్యశాఖతో ప్రస్తావించింది.

ప్రభుత్వం పాఠశాలల్లో, శిక్షణ పొందిన పట్టభద్రులను మాత్రమే నియమించగోరుతున్నది. కానీ ఉపాధ్యాయుల పరిస్థితిని మెరుగుపరిచే సదుపాయాలు చేయలేక పోతున్నదని తెలుస్తున్నది.

ప్రస్తుతం పట్టభద్రులైన ఉపాధ్యాయుల శిక్షణకు అయిదు కళాశాలలు ఉన్నాయి. వాటిలో తలా 150 మందికి మాత్రమే శిక్షణ లభిస్తుంది. సెకెండరీగ్రేడు స్థాయింగు పొందినవారికి రాజమండ్రి, హైదరాబాద్‌లో పంపిస్తే బి.ఇడి. కోర్సును పడుపుతున్నారు. ఏటేటా 190 మందిని చేర్చుకుంటారు. అందువల్ల ఏటా 940 మంది అభ్యర్థులకు మాత్రం శిక్షణసదుపాయాలు లభిస్తున్నాయి.

బి.ఇడి. శిక్షణ పొందినవారిలో (పూర్తి కోర్సు చదివినవారు) 80 శాతానికి ఎక్కువ కాకుండా అధ్యాపకులుగా పనిచేయవచ్చును. మిగతావారు అంతకన్నా మంచి ఉద్యోగాలను వెతుక్కుంటారు. తగు సంఖ్యలో శిక్షణ ఇవ్వటానికి అవసరమైన ఏర్పాట్లను చేయుటమేకాకుండా, శిక్షణపొందినవారు వేరే ఉద్యోగాలకువెళ్లిపోకుండా నిరోధించే చర్యలనుకూడా తీసుకోవాల్సి ఉందని ప్రభుత్వానికి సూచించారు.

11వ తరగతి, 12వ తరగతికి బోధించే ఉపాధ్యాయులకు విశ్వవిద్యాలయాలు సంక్షిప్త సర్టిఫికేటు కోర్సులు నిర్వహిస్తున్నాయి. దీనిని కొనసాగిస్తే, రాజమండ్రి ట్రైనింగ్ కాలేజీలో పట్టభద్రానంతర ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే సదుపాయాలు ఉన్నందున సుశిక్షితులైన అర్హులైన పట్టభద్రానంతర అధ్యాపకులు కావలసిన సంఖ్యలో దొరుకుతారు.

అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు.

టెండరు నోటీసు

No. AA1/4876/63 Date 18-7-64

కెమికల్ టెక్నాలజీ విభాగము కొరకు ఒక భవనమును నిర్మించుటకై సీలువేయబడిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారిచే 20-8-64 తేదీ సా॥ 4 గంటలవరకు కోరబడుచున్నవి. టెండ్రాళ్ళు, మరియు వివరములకు వాని ఖరీదులుగాను రు. 50/-లతోపాటు రిజిస్ట్రారువారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిస్ట్రారు. (ఎకౌంట్సు),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు నోటీసు

అనంతపూరు మునిసిపాలిటీ

అనంతపూరునందలి గడియారస్థంభము సమీపమున బళ్ళారి రోడ్‌నకు చేరి యున్న మూడు అంగడి గదులను లీజునకు యిచ్చుటకుగాను సీలు చేసిన టెండర్లు క్రింది సంతకపుదారునిచేగాని లేక వారి అనుమతి పొందిన వ్యక్తిచేగాని 10-8-64 తేది సా॥ 4 గంటలవరకు ఎర్నెస్టు సొమ్ము రు. 100 లతోపాటు అందుకొనబడును. లీజు షరతులకై క్రింది సంతకపుదారునికి దరఖాస్తు చేయుండి.

అనంతపూరు 26-7-64 } ఎం. వీ. జబ్బార్, మునిసిపల్ కమీషనర్.

అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు

టెండరు ప్రకటన

No. AA1/7610/60 Dt. 17-7-64

యూనివర్సిటీ వార్తు కేంపస్‌లో నున్న క్రీడా స్థలములకు సంరక్షణ పనిని చేయుటకై సీలువేయబడిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారిచే 17-8-64 తేదీ సా॥ 4 గంటలవరకు అందుకొనబడును. షెడ్యూళ్ళు మరియు వివరములకొరకు వాటి ఖరీదు క్రింద రు. 10/-లతోపాటు రిజిస్ట్రార్ వారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు),
యూనివర్సిటీ కార్యాలయము, వాల్తేరు.

నల్గొండజిల్లా భువనగిరిలో సహకారోద్యమ కార్యకర్తల సమావేశంలో రాష్ట్రసహకారమంత్రి శ్రీ తోట రామస్వామి ప్రసంగించారు.

బోనస్ సిఫార్సులు: సంజీవయ్య హామీ

(1 వ పేజీ తరువాయి)

ఆందోళనాత్మకమైన వైఖరి దోహదకారి కాదు. ప్రతి సమస్యను దాని పరిధులను మనసులో పెట్టుకుని మనము పరిశీలించాలి. కార్మికులు యజమానులు నెహ్రూగారు అన్న ఈ మాటలనుగూర్చి చక్కగా ఆలోచించాలి, సత్వర సమస్యలను గూర్చి చర్చించే టప్పుడు జాతీయ శ్రేయస్సును మనసులో ఉంచుకోవాలని కోరుతున్నాను.

బోనసు కమిషన్ సిఫార్సులను అంగీకరించి వెంటనే అందుపై చర్య తీసుకోవాలన్న కోర్కె ఒకటున్నది. కార్మిక పక్షం మిత్రులు కన బరుస్తున్నట్టు ఈ ఆతురత ప్రశంసనీయ మైనదే. కాని, ఈ విషయం యొక్క ప్రభావము ఆర్థిక వ్యవస్థను సంబంధించిన చాలా అంశాలపై ఉంటుంది గనుక తొందరపాటుతో నిర్ణయంచేయడం జరుగదు.

21వ భారత కార్మిక మహాసభ జరిగి సంవత్సరమైనది. ఈ సంవత్సరంలో చాలా కష్టాలు వచ్చిపడ్డాయి. చైనా దురాక్రమణ అట్లాగే ఉండిపోయినది. దేశం ప్రధాని నెహ్రూను కోల్పోయినది. ఆయన చూపిన సంతాలో వెళ్లేందుకు మనము ప్రయత్నిం చాలి. శ్రీ నెహ్రూ స్మారక నిధికి అందరూ ఉదారంగా విరాళాలు ఇస్తారని నా నమ్మకము. మన ప్రణాళిక ప్రజాస్వామ్య ప్రాతిపదికన అమలుజరుగుతుంది. కరువుభత్యం విషయం... జీవన వ్యయం సూచీతో కరువుభత్యం సర్దుబాటును కొందరు సూచించారు. జీవన వ్యయం పెరుగుదల నింతో ఆమేరకు కరువు భత్యం పెంచాలని సూచించారు. జీవన వ్యయ సూచీ అంకెలలో కొన్ని లోపాలను కనుగొనడమైనది. ఈ విషయంలో గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన సంఘాలు సిఫార్సులుకూడా చేశాయి. ఇలాంటి సంఘము రాజస్థాన్‌లో పనిచేస్తున్నది. ఢిల్లీలోకూడా ఒక సంఘం ఏర్పాటు చేయబడుతున్నది. 1960 సంవత్సరంను ప్రాతిపదికగా తీసుకుని, అందరికీ సంతృప్తి కరమైన దేశం యావత్తుకు వర్తించే నూతన జీవన వ్యయ సూచీ నంబర్లను తయారుచేసి ప్రచురించేందుకు కృషి జరుగుతున్నది.

1963లో నష్టమైన 'మనిషి— పని దినాలు తగ్గిపోయినవి. 1962 లో 61 లక్షల పని దినాలు నష్టముకాగా 1963లో 32.68 లక్షల పని దినాలు మాత్రమే నష్టమయ్యాయి. కేంద్ర రంగములో 40 శాతం వివాదాలు పరిష్కృతమయ్యాయి. దురదృష్టవశాత్తు 1964లో మొదటి నాలుగు మాసాలలో ఈ ధోరణి వెనుకదిరిగింది. ఇప్పటికే 25.91 లక్షల 'పని— దినాలు' నష్టమవడం జరిగింది.

కొందరు మిత్రులు ప్రత్యక్ష చర్యకు దిగుతామని బెదరిస్తున్నారు. మనమున్న నేటి పరిస్థితుల్లో పనిని ఆపివేస్తామన్న భావంతో చెప్పే ఈ 'ప్రత్యక్ష చర్య' వ్యాయ నమ్మతము ఏమాత్రమునూరదు. ఉత్పత్తిని ఆపివేయడంతో ధరలను ఎలా తగ్గించగలరో నా కర్థము కావడంలేదు. ప్రత్యక్ష చర్య ఏగ్రేవా ఉంటే అది అధికోత్పత్తిని సాధించే చర్యగా ఉండాలి. ఉత్పత్తిని ఆపివేయడం వల్ల కార్మికులే గాకుండా అన్నివర్గాలవారు కష్టపడవలసి వస్తుంది.

వస్తువులున్న అవసర వస్తువుల పంపిణీ పద్ధతిలో దొంగ నిల్వల ధోరణి ఉంది. మన కున్న వాటి సక్రమ పంపిణీకి తగు చర్యలను ప్రభుత్వము తీసుకుంటుంది. అధికోత్పత్తి అన్నిటికంటే ప్రధానమైనది. ఉత్పత్తిని దెబ్బతీసే చర్యవల్ల మన కష్టాలు ఎక్కువ అవుతాయేకాని తగ్గవు.

వివిధ పరిశ్రమలకు వేతన నిర్ణాయకసంఘా లను నియమించాలని కోరుతున్నారు. కాటన్ టెక్స్‌టైల్స్ పరిశ్రమకు రెండవ వేతన నిర్ణాయక సంఘము, సీమెంటు పరిశ్రమకు ఒక వేతన నిర్ణాయక సంఘం ఏర్పాటుచేయబడుతున్నవి. రేవులలో, డాక్‌లలో పనిచేసే కార్మికులకుకూడా వేతన నిర్ణాయక సంఘమును ఏర్పాటుచేయాలని నిర్ణయించాము. ఇంజనీరింగ్, కెమికల్స్, ఎరువులపరిశ్రమలకు కూడా వేతన నిర్ణాయక సంఘాలను నియమించే విషయమై ఆలోచిస్తున్నాము.

"పేరోల్ సేవింగ్స్" పథకానికి మీరు మద్దతునిస్తారని, పథకము సాఫీగా పనిచేసే టట్లు చూస్తారని నా ధృఢ నమ్మకము. ఇందులో నా కెలాంటి అనుమానములేదు. ఈ మహోపకారకు చక్కని ఏర్పాట్లు చేసినందుకు మైసూరు ప్రభుత్వానికి నా కృతజ్ఞతజ్ఞతాభివందనములు."

క్రీడారంగం

అమెరికన్ టెన్నిస్ పోటీలలో లాల్, మిశ్రాల విజయపరంపర

సౌత్ ఆరంజ్ (న్యూజెర్సీ), జులై 29 : భారత ఆటగాళ్లు ప్రేమ్‌జిత్ లాల్ ఎస్. పి. మిశ్రాలు, నేడిక్కడ ఈస్టరన్ గ్రాస్ హార్ట్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ మొదటివరుస పురుషుల డబుల్స్ జోటీలో అమెరికన్ ఆటగాళ్లైన బెయిలీ. బ్రౌన్, విలియమ్ టీమ్‌లను 6-4, 6-4 గేములతో ఓడించారు.

ఈస్టరన్ గ్రాస్‌హార్ట్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ రెండవవరుస పురుషుల సింగిల్స్ పోటీలో భారత్ ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్, న్యూయార్క్ ఆటగాడైన పాల్ క్రేమ్‌ను 6-3, 6-2 గేములతో ఓడించారు.

రెండవ వరుసలో మిశ్రా

విన్న జరిగిన మొదటి వరుసపోటీలో హైదరాబాద్ ఆటగాడు శివప్రకాశ్‌మిశ్రా, స్థానిక ఆటగాడైన డెన్నిస్‌పింట్‌ను 6-2, 6-1 గేములతో ఓడించారు.

ఆస్ట్రేలియాకుయాషెస్: మాంచెస్టర్ టెస్ట్ డ్రా

మాంచెస్టర్, జూలై 29 :— ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల మధ్యజరిగిన నాల్గవ క్రికెట్ టెస్టు నిన్నటిరోజుతో అంతమైంది. రెండుదేశాలమధ్య క్రికెట్ అధికారిక సూచకమైన 'యాషెస్'ను ఆస్ట్రేలియా యీవిధంగా దక్కించుకున్నది.

ఉభయవర్గాలు మొదటి ఇన్నింగ్సులో 600 పరుగులు సాధించటం టెస్టుక్రికెట్ చరిత్రలోనే అపూర్వం. నిన్న సాయంత్రం ఇంగ్లండ్, 611 కు 'అలవుటు' అయినప్పుడు, ఆస్ట్రేలియా తమ రెండవ ఇన్నింగ్సును ప్రారంభించటానికిగూడా వ్యవధే లేకుండా పోయింది. మిగిలిన ఆ ద్వి నిముషాలకాలంలో వారు వికెట్ నష్టంలేకుండా నాలుగుపరుగులు చేశారు. ఆస్ట్రేలియా, తమ మొదటి ఇన్నింగ్స్‌లో, డిక్కెర్ చేసిన ఎనిమిది వికెట్లకు అద్భుతమైన 656 పరుగు చేశారు.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌మీద తమను ఆధిక్యంపొందకుండా నిరోధించటానికి ఆస్ట్రేలియా చివరవరకు ఎంతో బిగువుగా బౌల్‌చేస్తూ వచ్చింది.

33 ఏళ్ల ఇంగ్లండ్ బాట్స్‌మన్ కెన్ బారింగ్టన్ దేశీయ టెస్టులలో యింకకు ముందు ఎన్నడూ సెంచరీచేసిన పాపాన పోలేదు. అలాంటి బారింగ్టన్, తన క్రికెట్ జీవితానికి అంటిపెట్టుకుపోయినట్టుగా 256 పరుగులు సాధించారు. 11 గంటల 25 నిముషాలపేపు బాట్‌చేశారు.

జర్మన్లచే అయిదు హాకీ టెస్టులు

బొంబాయి, జులై 28: టోక్యో ఒలింపిక్ ఆటలనుంచి స్వదేశానికి తిరిగి వెళ్లేటప్పుడు, అక్టోబర్ ఆఖరులోగాని లేదా నవంబర్ మొదట్లోగాని జర్మన్ హాకీజట్టు, భారత దేశంలో అయిదుటెస్టులు ఆడనున్నదని తెలుస్తున్నది.

మద్రాస్ హాకీ సెమీ ఫైనల్లో టి. ఐ. సైకిల్స్

మదరాసు, జులై 29: నిన్న లేపాక్ మైదానంపద్ద జరిగిన ఎం. సి. సి హాకీటోర్నమెంటులో టి. ఐ. సైకిల్స్, 2-1 గోలులతో (ప్రత్యేక సాయుధ పోలీస్ (ఎస్. పి. పి) జట్టును ఓడించి సెమీఫైనల్‌లో ప్రవేశించారు.

వారిప్పుడు దక్షిణరైల్వే 'ఏ'తో ఆడవలసి ఉంది.

జట్టుపోలుకప్ ఫుట్‌బాల్

మదరాసు, జులై 29. జట్టుపోలు కప్పు నిమిత్తం జరిగే సౌత్ ఇండియన్ అథ్లెటిక్ అసోసియేషన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆగస్టు 1 నుంచి యిక్కడ ప్రారంభమవుతుంది.

యూనిట్ పత్రాల అమ్మకం

ఆగస్టు 14 వరకు పొడిగింపు

బొంబాయి, జులై 28: యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా ధర్మకర్తల మండలి యూనిట్ ప్రారంభ అమ్మకపు కాలాన్ని జులై 31 నుంచి ఆగస్టు 14 వరకు పొడిగించాలని నిశ్చయించింది.

ఈ యూనిట్ పథకం ఇప్పుడు సవరింపబడిన ప్రకారం సంయుక్త దరఖాస్తుదారులు—వారిలో ఎవరూ మైనరుకాని పక్షంలో—తమలో ఏ ఒకరిదిగాని, చనిపోయిన పక్షంలో రెండవ వారికిగాని, మిగిలివారికిగాని ఆ యూనిట్ పత్రాలు వెండేలాగున ఏర్పాటు చేసుకోవచ్చు. మరో సవరణ ప్రకారం 1960 పొస్టాఫీస్ రిజిస్ట్రేషన్ చట్టాన్ననుసరించి రిజిస్టరు కాబడిన సంఘాలుకూడా తమపేరులో యీటిని కొనుక్కొని వుండుకోవచ్చు. జులై 22 వరకు ఈ యూనిట్ పత్రాలకై 40 వేల దరఖాస్తులు వచ్చాయి. ఆ పిదప రోజూ దేశం నలుమూలలనుంచి వస్తూనే వున్నాయి. వీటి పరిశీలన ప్రారంభమయిందని, ఒకటి రెండు వెలలో పత్రాల జారీ జరుగుతుందని ప్రకటన వెలువడింది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, జూలై 31

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 7-20 గాంధి మార్గము 7-45 సినిమా. భీమశంకరరావు: ఖయాల్ 8-15 బృందగానం 8-36 వి. బి. నీలారాయ్: వీణ మ॥ 11-45 (విజయవాడనుండి రిలే) 12-15 బి ఎళి 12-30 (విజయవాడ నుండి రిలే) 2-00 బి ఎళి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 మరాటీ శ్రోతలకు 7-15 సమరంగం(హిందీ) 7-30 బి ఎళి 7-45 (మద్రాసునుండి రిలే) 9-30 (విజయవాడనుండి రిలే) 9-45 సినిమా. భీమశంకర రావు: ఖయాల్ 10-35 వసంత సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ ఎళి 7-45 వసంత సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ ఎళి 9-00 వసంత సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 ఎ ఎళి 12-15 లలిత సంగీతం 12-30 ఎ ఎళి 2-00 అల్. వసకవల్లి.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ ఎళి 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (మద్రాసునుండి రిలే) 7-45 ఎ ఎళి 9-30 ఎ ఎళి 9-45 వి. బి. నీలారాయ్: వీణ 10-30 ఎ ఎళి 10-35 వసంత సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 (హైదరాబాద్‌నుండి రిలే) 7-20 గాంధీ మార్గము 7-30 లాల్గుడి జి. జయరామన్: వయోలిన్ 8-15 (హైదరాబాద్‌నుండి రిలే.)

మ. 11-30 రాష్ట్రగాం 11-45 మాధ్యమిక పాఠశా. లకు 12-15 వార్తలు—వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి 1-30 ఫిల్మ్ సంగీతం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 (గ్రామస్థుల కార్యక్రమం 7-30 (మద్రాసునుండి రిలే) 9-30 సాహిత్య నదిని 9-45 లాల్గుడి జి. జయరామన్ 10-35 వసంత సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 7-00 తుది స్పీడల్. ల్ 7-30 గాంధీ అంజలి 8-00 మధురగీతం.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1-00 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 ఉన్నత పాఠశాలలకు 2-45 పాఠశాలలకు (తెలుగు)

సా. 5-30 ప్రసంగం (తమిళం) 5-40 కోయంబత్తూర్ శకుంతలాదేవి 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-30 భూమిం (తమిళం) 7-45 బి ఎళి 9-00 వాద్య గోష్ఠి 9-15 కదంబం 9-30 ఇల్లిళ్లై 9-45 సంగీతాప్యుతం 10-30 వసంత సమాప్తి.

మద్రాస్-బి

(211.3, 60.98 మీటర్లు)

ఉ. 6-45 ఎ ఎళి 7-15 సంగీత మంజరి 7-30 కె. ఎస్. సుబ్రహ్మణ్యం: నాదస్వరం.

(211.3, 41.90 మీటర్లు)

మ. 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ ఎళి 1-00 మాదర్ విగిస్పి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ ఎళి.

(211.3, 60.98 మీటర్లు)

స

భారత్‌పై ఆరోపణలతో భద్రతామండలికి పాక్ లేఖ

కశ్మీర్ సంఘటనలో తన సేనలు 'ఆత్మరక్షణార్థం' దాటినట్లు ఒప్పుకోలు

యుద్ధవిరమణహద్దు

న్యూయార్క్, జులై 29: ఈ సంవత్సరం ఫిబ్రవరి 21న తన సేనలు కశ్మీర్ ప్రాంతంలో కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించినమాట నిజమేనని పాకిస్తాన్ ఒప్పుకొన్నది.

అయితే అది కేవలం 'స్వీయ రక్షణార్థం', 'వెంటాడటం'లో జరిగిందని వాదించింది.

భారతదేశంమీద ఆరోపణలతో భద్రతా మండలికి వ్రాసిన ఒక ఉత్తరంలో ఈ విషయం ఉటంకించబడింది. సమితిలోని పాకిస్తాన్ ప్రతినిధి నిన్న భద్రతామండలి అధ్యక్షునికి వ్రాసిన ఈ ఉత్తరంలో ఫిబ్రవరి 26 నుంచి మే 20 వరకూ భారతదేశం యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించిన 5 సందర్భాలు సేర్కొనబడినాయి.

ఈ సంఘటనలలో భారతసేనలు నిరాయుధులైన పాకిస్తానీపౌరులను కొట్టటం,ఎత్తుకు పోవటం, చంపివేయటం లాంటి ఘోరమైన పనులు చేశాయనీ, సమితిపరిశీలకులు కూడా భారతదేశం తప్పనీ నట్లు తేల్చారనీ, ఇటువంటివి మళ్ళీ జరగకుండాచేయవలెననీ, అస్త్రప్రాణాలకు కలిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలనీ పాకిస్తాన్ భారతదేశాన్ని కోరిందనీ ఈ ఉత్తరంలో వుంది.

కశ్మీర్ సంఘటనలో పాకిస్తాన్‌ది తప్పు అని సమితిపరిశీలకులు నిర్ణయించటం, భారతదేశం పాకిస్తానుకు తీవ్ర నిందనను తెలిపి, పరిహారాన్ని కోరటం తెలిసిన విషయాలే.

పాకిస్తాన్ మళ్ళీ ఈ విధమైన భారత్ ప్రతికూలప్రచారాన్ని ఎందుకు పారంభించిందా అని పరిశీలకులు తికమకపడుతున్నారు. నెహ్రూ నిర్యాణానంతరం, లాల్‌బహదూర్ ఆధ్వర్యాన సంప్రతింపుల ప్రతిపాదన వచ్చిననాటినుంచీ పాకిస్తాన్ ఇటువంటి ప్రచారాన్ని ఆపివేసింది.

భారత్, పాకిస్తాన్ల దేశీయ వ్యవహారాల మంత్రులు త్వరలో కలుసుకొనటానికి నిర్ణయం జరిగినతర్వాత పాకిస్తాన్ సమితిద్వారా ఈ వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించటాన్ని పరిశీలకులు ముఖ్యంగా గమనించారు. సమితి సర్వప్రతినిధిసభ వచ్చే సమావేశంలో కాశ్మీర్ ప్రస్తావనను తీసుకురానటానికి ఈ ప్రయత్నం అయివుంటుందని ఊహిస్తున్నారు. ఈ నిందమోపే పాకిస్తాన్ ఆత్మవిశ్వాసం, ఇతరదేశాలనూ కదిపి మాస్తున్నది కూడాను.

పాక్ కాల్పులవల్ల ఒక గ్రామస్థుని మృతి

23-వ తేదీ రాత్రి పాకిస్తానీ సైనికులు 12 మంది కదెన్‌కు ఈశాన్యంగా 26 మైళ్ళలో యుద్ధవిరమణ రేఖను దాటి భారత ప్రాంతంలోకి వచ్చి కాల్పులు జరిపారని, ఒక గ్రామస్థుడు మరణించాడని శ్రీనగర్‌కు నిన్న వార్త అందింది. పాకిస్తానీలు నాలుగుండ్లు కాల్చారట.

'కాశ్మీర్ సమస్యను కాశ్మీరిలే పరిష్కరించాలి'

కాశ్మీర్ సమస్యను కాశ్మీరిలే పరిష్కరించాలనీ, వారి ఆమోదంపొందిన ఏ పరిష్కారమూ విలువదనీ పాక్ విదేశాంగమంత్రి భుట్టో నిన్న టోరూంట్‌లో అన్నారు.

ఈ సమస్య విషయంలో ఇటీవల పరిణామాలుగా ఆయన షేక్ అబ్దుల్లా విడుదలనూ, పాకిస్తానీలో అలజడి హెచ్చుతూవుండటాన్ని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీలో పాకిస్తాన్ హైకమీషనరు అర్షద్ హుస్సేన్ నిన్న భారత కామన్వెల్త్ కార్యదర్శి పి. ఎన్. ఝూని కలుసుకొన్నారు. అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ విదేశీ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి ఎం. జి. దేశాయ్‌ని కలుసుకొన్నారు.

రాజాజీ కుమార్తెపై హత్యాప్రయత్నం కేసు

శ్యామారావుకు 4 సం॥లు కఠిన శిక్ష

మద్రాస్, జులై 28: శ్రీ రాజగోపాలాచారి గారి కుమార్తె శ్రీమతి నామగిరిని హత్యచేయుటకు ప్రయత్నించిన పేరంలో నగర సెషన్సు జడ్జి శ్రీ ఎస్. గణేశన్ వేణు త్యాగరాయ నగర్ ఓయిలర్ శ్రీ యు.యల్. ఇ. శ్యామారావుకు 4 సం॥ సంవత్సరాలు కఠినశిక్ష విధించారు.

గత మార్చి 9 వ తేదీన శ్రీమతి నామగిరి బజాలుల్లా రోడ్‌లోని తన నివాసములో వరండా మెట్లమీద కూర్చుని పేపరు చదువుకుంటూ వుండగా శ్యామారావు ఇంట్లో ప్రవేశించి ఆమెను పాడియైన ఆయుధంతో తలమీద గాయపరచినట్లు ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు.

ఐ. పి. సి. 307, 451 ం క్రింద శ్యామారావుపై కేసుపెట్టారు.

డాక్టరు ఇచ్చిన అభిప్రాయం సమర్థించిన శ్యామారావుకు మతిస్థిమితములేదనే వాదనను న్యాయమూర్తి నిరాకరించారు.

పిటిషన్లిస్ట్ ప్రాసిక్యూటరు శ్రీ పి. రాజమాణిక్యం ప్రాసిక్యూషన్ నిర్వహించారు. శ్రీ యం. ఆర్. ప్రభు నేరస్థుని తరఫున హాజరయ్యారు.

కేంద్రంలో భారీ ఇంజనీరింగు శాఖలో మంత్రిగా నియమితులయిన శ్రీ టి. ఎన్. సింగ్‌చేత రాష్ట్రపతి మొన్న 25-న ప్రమాణస్వీకారం చేయిస్తున్నప్పటి చిత్రం. ప్రక్కనే ప్రధాని శాస్త్రి ఆసీనులై వున్నారు.

కోటిపౌన్ల బ్రిటిష్ ఋణం

ఢిల్లీలో సంతకాలు: దిగుమతి అవసరాలకు వినియోగం

న్యూఢిల్లీ, జులై 28: నేడిక్కడ సంతకాలైన ఒక ఒడంబడిక ప్రకారం, భారతదేశానికి బ్రిటన్‌నుంచి కోటి పౌన్ల ఋణం (రు. 13.3 కోట్లు) లభిస్తుంది.

గత మే 26 వాషింగ్టన్‌లో జరిగిన భారత ఋణదాతల సమావేశంలో బ్రిటిష్ ప్రభుత్వం యివ్వజూపిన 3 కోట్ల పౌన్ల అదనపు సహాయం నుంచి యీ ఋణం యిప్పుడు లభ్యమవుతున్నది.

ఈ 3 కోట్లపౌన్ల మొత్తాన్ని భారత తృతీయ ప్రణాళికాంతర్గత ఆర్థికాభివృద్ధి ఖర్చులకుయ్యే విదేశీ మారకానికి బ్రిటిష్ వాటాగా 1964-'65 లో సరివెడతారు.

ఒడంబడిక పత్రాలమీద ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి శ్రీ గోవిందన్‌నాయర్, యిక్కడి బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్ బూత్‌లు సంతకాలు చేశారు.

భారతదేశం, యీ ఋణాన్ని బ్రిటన్‌నుంచి వివిధరకాల సరుకులను కొనటానికి వినియోగిస్తుంది.

ఈ ఋణాన్ని ఫలానా అభివృద్ధి ప్రాంక్టుకు మాత్రమే ఉపయోగించాలని విధాయకతేదీదీలేదు. ప్రస్తుత దిగుమతి అవసరాలకు దీనిని వాడుకోవచ్చు. దీనిని ముఖ్యంగా ఎంతో ప్రయోజనకరమైన రూపంగా అధికార వర్గాలవారు అభివర్ణించారు.

ఈ మొత్తంలో భారత తృతీయ ప్రణాళికకు బ్రిటిష్ ప్రభుత్వం యింతవరకు 1350 లక్షల పౌన్లు (రు 180 కోట్లు) యిచ్చినట్లయింది. 720 లక్షల పౌన్లు యిదివరకే పంపిణీ చేయబడ్డది.

తంజావూరు, జులై 28: తిరువాయూర్ సమీపంలో కందియూర్ గ్రామంలో పిడుగు పాటుకు ఒక వ్యక్తి మరణించాడనీ, ఇద్దరు క్షతగాత్రులైనారు. క్షతగాత్రులను తిరువాయూర్ ఆస్పత్రిలో చేర్చారు.

బెంగుళూరు ఫ్యాక్టరీలో జెట్ ఇంజన్ నిర్మాణం

—త్వరలోనే ప్రయోగ పరీక్ష

న్యూఢిల్లీ, జులై 28: భారతదేశంలో ప్రథమ పర్యాయం హిందూస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీలోని ఒక ఇంజనీరు స్వోపజ్ఞంగా మొదలునుంచి తుదిదాకా పూర్తిగా జెట్ ఇంజన్‌ను నిర్మించాడు. దీనికి "బెంచ్ పరీక్షలు" పూర్తిఅయినాయి. త్వరలోనే విమానచట్రంలో అమర్చి ఎట్లా పనిచేస్తుందో పరీక్ష చేస్తారు.

ఈ ఇంజను సమూనాదగ్గరనుంచి హెచ్. ఏ. ఎల్. ఇంజనిరే తయారుచేశారు. దీనికి పనికివచ్చే చట్రంకూడా అందులోనే తయారు చేయబడింది. దీనిని "మైత్రి" విమానాలకు ఉపయోగిస్తారు. జెట్ మైత్రీలను విమానాల విషయంలో స్వయంపోషకత్వాన్ని సాధించడానికి ఇది ఉద్దేశింపబడింది.

ఈ సంవత్సరం అంతానికి ఈ మైత్రీలను నిమూనా నిర్మాణ అవుతుంది. ఆ తర్వాత ఇందులో విమానంటి లోపములేవని తేలితే, పెద్దఎత్తున ఉత్పత్తి ని ప్రారంభం చేస్తారు.

భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణ సమస్య

తెలంగాణా అర్చకసంఘం కార్యదర్శి సూచన

హైదరాబాద్, జులై 27: తెలంగాణా ప్రాంత అర్చక సంఘం కార్యదర్శి శ్రీ టి.వై పరసింహాచార్య ఇలా వ్రాస్తున్నారు: "పంచరాత్ర ఆగమ సిద్ధాంతానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఆ సిద్ధాంతములో కుణ్ణంగా అవగాహన కలిగి ఉన్న వారేగాక, విశిష్టాద్వైత సాంప్రదయాచారాలను ఎరిగినవారై ఉండడము అత్యవసరము. ఈ దృష్టితో చూచినప్పుడు భద్రాద్రి సీతారామచంద్రస్వామివారి ఆలయ పునర్నిర్మాణము విషయంలో కలిగిన సిద్ధాంతిక సందేహ నివారణలకు తుది తీర్పు భారాన్ని కంచి కామకోటిపీఠానికి వప్పగించినంతమాత్రాన చాలదని లోస్తోంది. శ్రీ కామకోటిపీఠములో ఎన్నిక జరిగినది గనుక అందుకు భిన్నంగా మూడనలుగురున్నటుకన్న వారితోపాటుగావామామా రెడ్డిరయ్యంగార్‌గారినివగాని, లేక ప్రతివాది భయంకర అనంగదాచార్యులుగారినో నియమించి పరిశీలన తుది నిర్ణయాలను తెప్పించుట సముచితము. ఈ అంశాన్ని గమనిస్తారని ఆశిస్తున్నాను. సాత ప్రమాణాన్నే తీసుకుని కట్టడాల నిర్మాణము కావిస్తే ఇంత రాద్ధాంత సిద్ధాంతాలు లేకపోయేవి. ఈ పలు పంక్తులు సంప్రతింపులు సమస్యే ఉత్పన్నమయ్యేది కాదు. ఏది ఎలావున్నా ప్రజాభిప్రాయానికి భిన్నంగా, శాస్త్రానికు భిన్నంగా కమిటీ వ్యవహరించకుడదు కోరదగినదిగా."

న్యూఢిల్లీ, జులై 28: ఈ సంవత్సరం స్వాతంత్ర్యదినోత్సవంనాడు లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి జాతీయపతాకం ఎగురవేస్తారు. స్వాతంత్ర్యదినోత్సవప్రసంగంచేస్తారు. అంతకుముందు సైనిక విన్యాసాలు అవీ జరుగుతాయి.

కంబోడియాపై విషచూర్ణం

దక్షిణ వియత్నాంపై ఆరోపణ

నామ్‌పెన్, జులై 28: దక్షిణ వియత్నాం విమానాలు కంబోడియాలోని అనేక గ్రామాలపై విషపదార్థమైన పసుపుపచ్చని పొడిని చల్లాయని కంబోడియాప్రభుత్వం నేడు ఆరోపించింది.

ఈ విషంవల్ల ఇంతవరకు 76 మంది మరణించారని, అనేక పశువులు మరణించాయని ప్రభుత్వప్రకటన తెల్పింది. ఈ విషాన్ని దక్షిణవియత్నాం విమానాలు ఆంగ్-పీచ్ ప్రాంతంలో అనేక గ్రామాలపై చల్లినట్టు ఆరోపించారు.

దక్షిణ వియత్నాం విమానాలు ఈ విధంగా కంబోడియా పౌరజనాభాపై దౌర్జన్యంగా దురాక్రమణకు దిగిందని అంటూ కంబోడియా ప్రభుత్వం తన అక్షేపణను గట్టిగా తెలియచేసింది.

భద్రతామండలి, బ్రిటన్, రష్యా, అమెరికాలకుకూడా ఆక్షేపణ తెలియచేస్తున్నట్టు ప్రభుత్వప్రకటన చెల్లడిచేసింది.

ఈ పెచ్చరిసాడి జూన్ 13, జూన్ 20 తేదీలమధ్య, జూన్ 20-21 వ తేదీల మధ్య, రాత్రి, జూలై 9, 17 వ తేదీల మధ్య, జూలై 23 వ తేదీన చల్లబడిందని కంబోడియా ప్రభుత్వం ప్రకటించింది.

173 మందుగుండు సామాగ్రి పెట్టెలు వశం

కలకత్తా, జులై 28: కిడ్డర్‌పూర్ డాక్స్‌లోవున్న ఒక నౌకలోకలకత్తా కస్టమ్సు అధికారులు 173 పెట్టెల మందుగుండు సామాగ్రిని, మరోనాలుగు తుపాకిగుళ్ళు వున్న 'డ్రమ్ము'లను పట్టుకున్నారు. ఈ నౌక జులై 23 న ఈరేవుకు అమెరికానుంచి వచ్చింది. ఈ సరుకు పాకిస్తాన్‌కు పోతున్నట్లు తెలుస్తున్నది.

సైప్రస్ వ్యవహారం:

గ్రీక్ ప్రధాని పాపండ్రియో, మెకారియోస్‌ల ఏకీభావం

ఏథెన్స్, జులై 28: సైప్రస్ సమస్యను వ్యవహరించే విషయమై, సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్, గ్రీక్ ప్రధానమంత్రి జార్జ్ పాపండ్రియోలమధ్య పూర్తి ఏకాభిప్రాయం కుదిరినట్లు రాత్రి యిక్కడ జారీ చేయబడిన అధికార ప్రకటన ఒకటి పేర్కొన్నది.

ఈ ఉభయులు మూడున్నర గంటలసేపు సంప్రదింపులు జరిపారు.

గ్రీక్ ప్రధానమంత్రి నివాసంవద్ద జరిగిన యీ సమావేశానికి గ్రీక్ విదేశాంగమంత్రి శ్రీ స్టాన్‌రోస్ కాస్టోపౌలోస్, గ్రీక్ సైప్రియట్ విదేశాంగమంత్రి శ్రీ సైప్రియాన్ సిప్రియానూ గ్రీక్ రక్షణమంత్రి శ్రీ పెట్రోస్ గదోపౌలోస్, యింకా యిరువురు గ్రీక్, సైప్రియట్ ఉన్నతోద్యోగులు హాజరైనారు.

సైప్రస్‌లో సమితిదళం: ధాంట్‌కు మకారియోస్ లేఖ

నికోసియా, జులై 28: సైప్రస్‌లోని సమితి సైనికదళం స్వేచ్ఛగా సంచరించకుండా నిర్బంధాలు విధించాలని సైప్రస్ ప్రభుత్వం ఎన్నడూ ఉద్దేశించి ఉండలేదనీ నిజానికి అట్లా ఎన్నడూ చేయలేదనీ పేర్కొంటూ సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్, సమితి కార్యదర్శి ఉథాంట్‌కు ఒకకేబుల్ పంపించారు.

పి. ఎస్. పి. ఇట్లా తెలియజేస్తున్నది: సైప్రస్ భవిష్యత్తునుగూర్చి రాజీ అనేది వుండదని ఆ అనంతరం ఆర్చిబిషప్ మకారియోస్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. అంతేకాక "మేము టర్కీ సైప్రస్‌కు గ్రీస్‌తో సంబంధాలెట్టే లక్ష్యంతోనే ఆలోచనలు చేస్తున్నాము" అని కూడా ఆయన చెప్పారు.

సైప్రస్ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం చెందుతున్నదని, సమితి అధ్వర్యంలో దానికి పరిష్కారం కుదరాలనీ ఇందులో అన్ని పక్షాలవారి ఆమోదానికి వచ్చే పరిష్కార మార్గాన్ని ఆలోచించడమే సమితి మధ్యవర్తి కర్తవ్యం అని కూడా అధ్యక్షుడు మకారియోస్ విశదంచేశారు.

ఏజియన్ సముద్రంలో యుద్ధనౌకల కాపలా

ఏథెన్స్, జులై 28:— టర్కీ సరిహద్దులకు సమీపంలో వున్న 'ఛేస్' వద్దకు గ్రీస్ తన సైన్యాన్ని, ఏజియన్ సముద్రంలో వున్న 'అయిడల్' ద్వీపాలవద్దకు తన యుద్ధనౌకలను పంపిస్తున్నది.

అనటోలియా తీరంలో టర్కీ సైన్యాల కదలికనుగూర్చి వస్తున్న వార్తల పురస్కరించుకొని ముందు జాగ్రత్తకోసం గ్రీక్ ప్రభుత్వం ఇట్టి చర్యలకు పూనిక వహిస్తున్నట్లు పేర్కొనబడుతున్నది.

టర్కీ రేవులు బస్కాండరూన్, మెర్సిన్-లో టర్కీ నౌకాబలం కదలికలను గూర్చిగూడా 'వేగు' ఏర్పాట్లు చేయబడినట్లు గ్రీక్ రక్షణ వర్గాలవారు చెబుతున్నారు.

హోంశాఖ కార్యదర్శిగా శ్రీ ఎస్. రంగనాథన్?

న్యూఢిల్లీ, జులై 28: ప్రస్తుతం కేంద్ర పరిశ్రమలశాఖలో కార్యదర్శిగావున్న శ్రీ ఎస్ రంగనాథన్ కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా నియమించబడవచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుతం హోంశాఖకు శ్రీ విశ్వనాథన్ కార్యదర్శిగా వున్నారు. అయన్ను రాష్ట్రపతి కార్యదర్శిగా నియమిస్తారని అనుకుంటున్నారు. రాష్ట్రపతి కార్యదర్శిగావున్న శ్రీ ఎస్. దత్ రిటైరవుతున్నారు.

కామన్‌వెల్త్ రాజ్యాల విద్యామహాసభ

న్యూఢిల్లీ, ఆగస్టు 29: కామన్‌వెల్త్ తృతీయవిద్యామహాసభ ఆగస్టు 21 మొదలు సెప్టెంబరు 4 దాకా జరుగుతుంది. ఈ మహాసభకు భారతదేశపు ప్రతినిధివర్గం శ్రీ తాన్లా వాయకత్వంలో వెడుతుంది. ఇందులో 8 మంది సభ్యులు వుంటారు.

కాలం పురోగమిస్తూంది

WITCO

ఇప్పుడు ఒక మొబైల్ బ్రాంచి ఆఫీసు

నానాటికీ ఎక్కువవుతూన్న ఆంధ్రప్రదేశ్‌లోని మా ఖాతాదార్ల సౌకర్యార్థమై, అక్కడి కక్కడే వారికి సహాయపడేటందుకై ...

విజయవాడ - కాంగ్రెసు ఆఫీసు రోడ్

లో ఒక బ్రాంచి ఆఫీసును మే మిప్పుడు ప్రారంభించామని తెలియజేయడానికి మిక్కిలి సంతోషిస్తున్నాము.

ఇంకా, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన అన్ని పట్టణాలలోనూ పర్యటించుటకై, అన్ని హంగులూ అమర్చబడిన ఒక వాన్‌లో కూడా మా మొబైల్ బ్రాంచి ఉన్నది. మీ అవసరములకు మా బెజవాడ ఆఫీసుతో గాని లేక మా మొబైల్ బ్రాంచి మీ పట్టణమునకు వచ్చినప్పుడు గాని సంప్రదించండి.

వెస్ట్ ఇండియా ప్లాస్టిక్ ట్రేడింగ్ కంపెనీ

నారాయణ మొదలి వీధి, మద్రాసు-1. టెలిఫోన్ నం. 3371

కోయంబత్తూరులో: రాజ వీధి ; ; కాలికట్‌లో: ఎస్. ఎమ్. వీధి

పారిశ్రామిక మరియు ఆటోమోటివ్ ఇంజన్ ఓవర్‌హాల్

బ్యాంకో-రాయల్ గాస్కెట్లు

అమోఘంగా పనిచేయడానికి



తయారు చేయువారు: గాస్కెట్స్ & ఆయిల్‌సీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు

ది హెరాల్డ్ నిల్సన్ పాండెసన్, జిన్‌టాప్ డెనమార్కు వారి సహకారంతో

మద్రాసు, కేరళ, మైసూరు మరియు ఆంధ్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:

టి. వి. సుంద్రమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్

మదురై - తిరుచి - తిరునల్వేలి - పుదుక్కోట్టై - సేలం - కోయంబత్తూరు - త్రివేంద్రం:

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు - బెంగుళూరు - శికింద్రాబాదు (ద)

మద్రాసు ఆటో సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు - బెంగుళూరు

TVS

ప్రకాశం చిన్న పారిశ్రామికుడు.

అతనికి ముడి పదార్థములు కొనుటకు సొమ్ము కావాలి కాని ఎక్కువ వడ్డీ ఇవ్వజాలడు. ఏమీ హామీ ఇవ్వలేడు. అయనకు ఎవరు సహాయం చేయుదురు?

ది స్టేట్ బ్యాంక్ సహాయపడుతుంది.

అత్యంత పెద్ద బ్యాంకునకు— ఏకాతాదారున్ను బిగ్గుచిన్న వాడుకాదు.



దేశమంతటా గల తమ 1600 ఆఫీసుల ద్వారా, ది స్టేట్ బ్యాంకున్ను దాని ఆధీనమైన ఇతర బ్యాంకులున్ను లఘు పరిశ్రమలకు దిగువ ఆర్థికవసతులను సమకూర్చ గలవు.

ముడి పదార్థములు మరియు ముగింపు సరకుల హామీ మీద అడ్వాన్సు.

ఫేక్టరీ విదానపు అడ్వాన్సులు; హామీ బ్యాంకునందు తాకట్టు పేసియుంచబడ జాలని సందర్భమున, అప్పుతీసుకొనువారు ముడి పదార్థములను ఎప్పుడైనా తనిఖీ చూచుకొనవచ్చును.

కేవలం ఋణవసతులు; హామీలు ఇవ్వబడజాలని సందర్భమున,

మధ్యమ - గరువు అప్పులు: ఆధునిక మొనర్చుటకు మరియు విస్తరింపు నిమిత్తం.

వాయిదాల ఋణము యంత్రముల కొనుగోలునిమిత్తం.

స్వల్ప వడ్డీ 6 శాతం. కొన్ని ప్రత్యేక సందర్భాలలో హెచ్చువరిమితి 7 శాతం. సందర్భానుసారం సంధించే ఖర్చులుసహా.

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లఘు పరిశ్రమలకు పెద్ద యెత్తున సహాయం.

Alyar SB. 521 TL

శ్రీ క్రోధి సం॥ ఆషాఢ బు॥ షష్ఠి
గురువారం

ఆహార సమస్య

కేంద్రంలో ఆహారశాఖను శ్రీ సుబ్రహ్మణ్యం చేపట్టినది లగాయతూ, ఆహారసమస్యను పరిష్కరించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు ఇప్పటి వరకూ ఈ శాఖకు అధ్వర్యం వహించిన ఐదారుగురు ప్రముఖులు విఫలమనడమే గాక, ఆనాటి కానాడు సమస్యను మరింత క్లిష్టంచేసిపోనడంతో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రయత్నం ఎంతవరకు సానుకూలం కాగలదో, ఎంత త్వరలో ఈ సమస్య పరిష్కార సాధ్యం కాగలదో ఊహించలేము కాని, ఈ ప్రయత్నంలో ఆయన చిత్తశుద్ధిని ఎవరూ శంకించడానికి వీలు లేదు; ఆయన పట్టుదల ఎంతైనా ప్రశంసనీయం.

ఆహారశాఖామంత్రి అవగానే వివిధ రాష్ట్రాల మంత్రులను సమావేశపరచి, ఆహార సమస్యను, పరిష్కార ప్రయత్నంలో సాధ్యాసాధ్యాలను కొలతమటుకు శ్రీ సుబ్రహ్మణ్యం అర్థంచేసుకున్నారు; ఆ వెంటనే దక్షిణాదిన ధరలు తగ్గించే ఉద్దేశ్యంలో కొన్ని చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా తాము సంకల్పించిన చర్యలేమిటో మొన్న పత్రికా విలేఖరుల సమావేశంలో వివరించారు. ఆయన పేర్కొన్న చర్యలలో ముఖ్యమైనవి: (1) వచ్చే జనవరినుంచీ ఆహార ధాన్యాల వ్యాపారం నిర్వహించేందుకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు. (2) ఆగస్టు 1 నుంచీ దక్షిణ మండలంలోనూ ఆ తరువాత మిగతా రాష్ట్రాలలోనూ గరిష్ఠ ధరల అమలు. (3) రైతులకు టోకు, చిల్లర వ్యాపారస్థులకు ధరలు నిర్ణయించే నిమిత్తం ప్రధాన మంత్రి కార్యదర్శిగా ఉన్న శ్రీ ఝా అధ్యక్షతన తాత్కాలిక సంఘాన్ని నెలకొల్పడం. కంట్రోలు రేషనింగ్ అమలు జరపాలన్న ఆలోచనకు తావీయక పోవడం అలాగే ధాన్యం వ్యాపారంలో ప్రభుత్వం గుత్తి హక్కు చేపట్టలేని గాకుండ, వ్యాపారస్థులతో పోటీగా వ్యాపారాన్ని నిర్వహించాలని నిర్ణయించుకోవడం బాగుంది. అయితే ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం సంకల్పించిన ఈ చర్యలవల్ల ధరలు ఏమాత్రం అదుపులోకి వస్తాయి, ఆహార సమస్య ఎంతవరకు పరిష్కారోన్ముఖ మవుతుంది అన్నది ప్రశ్న.

క్రిందటినెలలో దక్షిణ మండలంలో ఆంధ్రనుంచి మిగతా రాష్ట్రాలకు కొన్ని రకాల [illegible] ఉత్తర్వు జారీచేసింది. ఫలితం మిగతా రాష్ట్రాలలో ధరలు తగ్గిపోగా, నరుకు ఎగుమతి మూలంగా ఆంధ్రలో ధరలు మరింతగా పెరిగాయి. దీనికి తోడు మహారాష్ట్రకు బత్తాయి బియ్యం ఎగుమతి చేయాలని కోరడంతో, పరిస్థితి విషమించింది. ఇప్పుడు ఆంధ్ర నుంచి ఏ రాష్ట్రానికీ బియ్యం ఎగుమతి కాకుండా నిషేధించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించడమేగాక, ఆ సంకల్పాన్ని వర్కులుకూడా బలపరుస్తున్నారంటే కేంద్రం ఎంత అవకతవకగా వ్యవహరించిందీ అర్థంచేసుకోవచ్చు.

తగినంతసరుకు లేక ఉన్నది బయటికి రాని పరిస్థితిలో గరిష్ఠ ధరల నిర్ణయంవల్ల ఫలితం ఉండకపోవచ్చు. అసలు ఈ ధరలు ఎలా నిర్ణయిస్తారో, ఏవిధంగా అమలు జరపగలరో కూడా తెలియదు. ఇప్పటికిన్నా తక్కువస్థాయిలో ధరలు నిర్ణయిస్తే, ఉన్న సరుకు కూడా మాయమై దొంగవ్యాపారం పెరుగుతుంది; ఇప్పటికన్నా ఎక్కువ స్థాయిలో నిర్ణయిస్తే నినిమయదాగులస్థితి మరి నిర్బంధ్లు మాతుంది; ఇప్పటిధరలనే గరిష్ఠ ధరలుగా నిర్ణయిస్తే, ప్రభుత్వం సైన్యాన్ని అంగీకరించిన్లే అవుతుంది. ఎన్ని కమిటీలు వేసినా అటు రైతుకు గిట్టుబాటయ్యేట్లుగా, వ్యాపారస్థునికి లాభం ఉండేట్లుగా, వినిమయదారునికి బాధ లేనివిధంగా ధరలు నిర్ణయించడం సాధ్యంగాదు. మధ్య వ్యాపారస్థులను తొలగించితే ఇది కొంతమటుకు సాధ్యం కాగలదని అనిపించవచ్చు. కాని దేశంలో లక్షలాది దాన్యం వ్యాపారస్థుల స్థానాన్ని భర్తీచేయగలిగినన్ని సహకార సంఘాలు ప్రభుత్వ ధాన్యం వ్యాపారసంస్థలను నెలకొల్పడం సాధ్యమేనా కాదు. ఆ సాహసానికి ఒడిగడితే ప్రజలయాతనయమయాతనే. ఇది గ్రహించే ప్రభుత్వ ధాన్యం వ్యాపారసంస్థ వర్కులతో పోటీగా వ్యాపారం నిర్వహించాలని నిశ్చయించారు. అయితే ఇక్కడ రైలుపై ధాన్యం రవాణా యావత్తు ఈ సంస్థకు గుత్తహక్కుచేసి, రోడ్డురవాణా పైనే వ్యాపారస్థులు ఆధారపడాలని అనడం అనుచితం. రోడ్డురవాణా ఖర్చులు ఎక్కువ గాబట్టి వ్యాపారస్థులు ఎక్కువ ధరకే ధాన్యం విక్రయించవలసి వస్తుందని, ప్రభుత్వ వ్యాపార సంస్థ పోటీకి తట్టుకోలేక వ్యాపారం వదలిపోగలరని ప్రభుత్వ ఉద్దేశ్యమైతే, పరోక్షంగా జాతీయం చేయడమే అవుతుంది.

ఈ నాడీలా ధరలు పెరిగిపోవడానికి మిగతా వెలాఉన్నా (1) ఉత్పత్తి సడిపోవడం ఒక ప్రధాన కారణం. గోధుమ ఉత్పత్తి నిరుటికన్నా 20 లక్షల టన్నులు తగ్గింది; బియ్యం ఉత్పత్తి కొంత పెగిగినా, అవసరాలకు తగినంత లేదు. ఈ సంగతి ప్రభుత్వానికి తెలుసు గాబట్టే ఈ ఏడు 50 లక్షల టన్నుల గోధుమ దిగుమతి చేయాలని, పాకిస్థాన్ కంబోడియాల నుంచి బియ్యం తెప్పించాలని నిశ్చయించింది; ఈ దిగుమతులతో పరిస్థితి మెరుగు కాకపోతే ఇంకా కొంతవరకు దిగుమతి చేసి అయినా, రేషనింగ్ సూత్రం ప్రకారం పంపిణీ జరిగేట్లుచూస్తే చాలామటుకు ధరలు వాటంతటనే తగ్గవచ్చు.

గ్రామీణ ఋణ భారం

ఒక రచయిత

గ్రామీణ ఋణములకు సంబంధించిన సమస్య ఒక్కభారత దేశానికే పరిమితమైనది కాదు. చాలాదేశాలలో ఈ సమస్య ఉన్నది. ఆస్ట్రేలియాలో టోపీ ఎంత పెద్దదిగా ఉంటే అప్పు అంతగా పుడుతుందనీ సామెత. దీనిని బట్టి ఆస్ట్రేలియావంటి దేశాలలో కూడా ఈ సమస్య ప్రబలంగా ఉన్నట్లు వ్యక్తమవుతున్నది. అయితే ఆ దేశాలకు, భారతదేశానికి కొన్ని తేడాలు ఉన్నాయి. ఆ దేశాలలో ఈ ఋణబాధ భారతదేశంలో అంత తీవ్రంగా ఉండి ఉండదు. అంతే గాక ఈ దేశంలో లాగా శౌక్యరంగా పాడుకుని పోయికూడా ఉండదు. మన దేశంలో ఈ గ్రామీణ ఋణసంబంధమైన సమస్య దేశం అభివృద్ధికి, ఆర్థిక పురోగతికి ప్రతిబంధకంగా ఉన్నది.

ఇటీవల ఈ వ్యవహారంలో ఒక కొత్త తేడా వచ్చి ఏడింది. జనాభా పెరగటం, భూమి మీద ప్రతిటా జనం అధికం కావటం ఈ ఋణభారం అధికం చేస్తున్నాయి. అంతే గాక ప్రజలలో ఆరోగ్యం హెచ్చింది. మరణములు రేటు తగ్గింది. ఇందువల్ల కూడ భూమి మీద ఆధారపడే జనం అధికం కావటం జరుగుతున్నది. భూమి మీద ఈ రద్దీని తగ్గించటానికి జనం సారవంతములు కని భూములమీదకు ఎగబడుతున్నారు. అందులో ఉన్న ప్రతినేలను సాగుకు లాయక్కీ చేస్తున్నారు. ఇందుమూలంగా సాత భూములలో సాంద్రంగా పెద్దవు కృషి సాగించడం, కొత్త భూములకు నీటి వసతులను సమకూర్చటం ఈ విధంగా ఖర్చులు పెరగటం సంభవిస్తోంది. వ్యవసాయరంగంలో కొత్త పద్ధతులు క్రమశః అవలంబిస్తున్నందున భూముల కోసం పెట్టుబడి, పరపతి అవసరం ఎక్కువ ఉంటున్నది. ఈ కారణాల చేత రైతు తనకు ఎక్కడ డబ్బు పుట్టే సాహకారం కనబడితే అక్కడనుంచల్లా డబ్బు పుట్టించుకోవడానికి ప్రయత్నంచేస్తున్నాడు.

భారత దేశంలో బ్రిటిషువారి ఏలుబడికి ముందు రైతుకు అప్పు నేయగల శక్తి తక్కువగా ఉండేది. ఇందుకు రాజకీయము, ఆర్థికము అయిన కారణాలే కాక తనిఖా విషయంలో కూడా ఇబ్బందులు ఉండడం వల్ల భూమి మీద అప్పు చేయటానికి అట్టే వీళ్ళు ఉండేవి కావు. కాని బ్రిటిష్ వారి పరిపాలన వచ్చిన తర్వాత భూములకు విలువలు హెచ్చాయి. రాజకీయమైన భద్రత చేకూరినది. తరవులకురక్షణ హెచ్చింది. భూముల కోసం ఎగబడటం ఆరంభమైంది. భూములలో డబ్బులు తెచ్చి వ్యాపారపు పంటలు పండించటం మొదలు పెట్టారు రైతులు.

పూర్వం భూములకు ఋణదాతలు అప్పులు కోసం కట్టుకోవటం అనే పద్ధతి ఆచారంగా ఉండేది కాదు. బ్రిటిష్ వారు వచ్చిన తర్వాత ఆ పద్ధతి ప్రచారంలోకి వచ్చింది. కోర్టులు ఏర్పడి ఋణదాతలకు దావాలేసిన బాకీలు ఉన్నప్పుడు భూముల మీద డిక్రీలు ఇవ్వటం ప్రారంభించాయి. భూములకు తాకట్టుపెట్టటం, దానిని వదిలించలేక పోతే ఆస్తి ఋణదాత పరం కావటం ప్రారంభమైంది. ఇన్ని కారణాల వల్ల గ్రామాలలో ఋణదాతలు, వడ్డీ వ్యాపారులు భూమి కుదువ పెట్టుకుని అప్పులు ఇవ్వటం ప్రారంభించారు. ఋణగ్రహీత ఆ ఋణాన్ని తిర్చలేకపోతే ఆ భూమి ఋణదాతది అయిపోతూ వచ్చింది. ఈ విధంగా భూములకు రక్షణలు, భద్రత ఏర్పడటం వల్ల ఎక్కువ అప్పులు పుట్టటం, దానితో ఋణభారంపెరగటం జరుగుతూ వచ్చింది.

గ్రామాలలో వడ్డీ వ్యాపారుల దగ్గర రైతు తీసుకునే అప్పులకు కొన్ని సందర్భాలలో నోటి మాటే కాని పత్రాలంటూ ఉండవు. లెక్కలు కూడా సరిగా ఉండవు. ఉన్న సందర్భాలలో ఏక పక్షంగా ఉండి రైతు చేసిన అప్పు ఎప్పటికీ తీరని స్థితి ఏర్పడి పోయింది. ఒకసారి రైతు కనుక వడ్డీ వ్యాపారి చేతుల్లో పడ్డాడంటే ఇక ఆతడు ఆ ఋణంలోనుంచి తేలటమనేది కన్పించని పరిస్థితి కూడా ఏర్పడింది. కరువులు, వరదలు తదితర మైన ఈతి బాధలు వచ్చినప్పుడు, గ్రామస్థులకు ఎన్ని సౌకర్యాలు ఉన్నా ప్రభుత్వం వారికి పరపతి సౌకర్యాలను కల్పించినా ఆ గ్రామస్థులు ఇప్పుడు కూడా వడ్డీ వ్యాపారుల దగ్గరకు పోవటం తప్పటం లేదు. తన ఇచ్చిన ఋణానికి భయం ఏమీ లేదని తెలిసి వడ్డీ వ్యాపారీ కూడా వీరికి అప్పు పెట్టడానికి నిస్సంకోచంగా ముందుకు వస్తున్నాడు. భూమి శిస్తు కొన్నికొన్ని చోట్ల అధికంగా ఉండటం, శిస్తు వసూలులో అధికారులు ఏమాత్రం ఔదార్యాన్ని ప్రదర్శించక పోవటం మొదలైన చిక్కుల వల్ల కూడా రైతులు వడ్డీ వ్యాపారుల చేతుల్లో పడిపోవలసి వస్తున్నది.

భారత దేశంలో వ్యవసాయక్షేత్రాలు అల్పపరిణామం కలవి. చిన్న చిన్న భూఖండాలు అధికంగా ఉండి భూమి చిన్నాభిన్నం అయిపోవటం చేతకూడా రైతుల ఋణభారం పెరుగుతోంది. గ్రామీణ భారత దేశంలో ఋణభారం అధికంకావటానికి అత్యంత ప్రధానమైన కారణం ఇదే. అంతేగాక తరచు పశువులు పస్తుపైపోతూ ఉండడటం, వంటలు సరిగా పండుతాయన్న నమ్మకం లేక పోవటం పల్లెల్లు మొదలైన సమాజ సంబంధమైన ఉత్సవాలకు దుబారాగా డబ్బు వ్యయం పెట్టడం వంటి కారణాల వల్ల కూడా ఈ ఋణభారం పెరుగుతోంది. ఇటీవల భూముల ధరలు పెరిగాయి. ఇతర వస్తువులు ధరలుకూడా అధికమైనాయి. వీటిలో కైతులకు ఋణాలు పుట్టించుకునే శక్తి కూడా ఎక్కువైంది, తేలికైంది. గ్రామీణ ఋణ భారం అధికం కావటానికి దారిద్ర్యం ప్రధాన కారణం అనే వాళ్ళు ఉన్నారు. ఇది ఒక కారణమేకాని పూర్తి కారణం కాదు. ఏకైక కారణమూ కాదు. గ్రామాలలో భాగ్య సంపద ఎక్కువ కావటంవల్ల వచ్చిన మార్పులు మూలంగా ఈ ఋణభారం పెరుగుతోంది. గ్రామాలలో జనులకు ఎక్కువ భద్రత చేకూరింది. భూముల ధరలు నిత్యమూ నిలిచి పెరుగుతున్నాయి. ఇందు వల్ల దారిద్ర్యం ఋణభారానికి కారణం అనటంకంటే దారిద్ర్యానికి కారణమవుతున్నదని అనటం సమంజసంగా ఉంటుంది.

గ్రామాలలో దారిద్ర్యంతో కృంగిపోతున్న జనం కూడా ఉన్నారు. వారికి అప్పు చేసే శక్తి లేదు. అప్పులూ పుట్టవు. ఇతర దేశాలతో పోల్చిచూస్తే మనదేశంలో ఈ గ్రామీణ ఋణభారం ఇంకా పడగ ఎత్తి నట్టు కూడా కన్పిస్తున్నది. రైతులయొక్క ఋణ భారాన్ని ఆ ఋణభారం దృష్ట్యా సమీక్ష చేసి చూస్తే, ఇది ఒక పెద్ద సమస్యగా కూడా ప్రతీతిని పొందదు. ఇతర వ్యవసాయిక దేశాలలో ఈ ఋణభారం బహుశా మనదేశంలోకన్నా ఎక్కువగాఉండి ఉంటుంది. ఆ దేశాలలో రైతులు అరువు పద్ధతిని కొన్ని వ్యవసాయ పరికరాల తాలూకు అప్పులను తీర్చటానికే జీవితమంతా కష్టించవలసి ఉంటుంది. పెట్టుబడికోసం కూడా ఆ దేశాలలో రైతులు అప్పులు చేస్తారు. అయితే ఆ దేశాలకు, ఈ దేశానికి కొనుగోలు శక్తిలోను, ఆర్థిక పరిస్థితిలోను, ద్రవ్య ప్రమాణాలలోను తేడాలు ఉండవచ్చును. ఇటువంటి విషయాలను విస్తరించకుండా ఉంచినా పైన చెప్పిన యథార్థం ఆసంగతమాత్రంకాదు.

భారతదేశంలో ఈ ఋణ భారం అతి తీవ్రమైనందువల్ల ప్రధాన సమస్య కావటం లేదు. విస్తృతమైనది కావటంలేదు. భారతదేశం బీద దేశం కావటంవల్ల కూడా ఈ ఋణ భారం ఒక సమస్యగా ఏర్పడటం లేదు. ఇది ప్రధాన సమస్య కావటానికి వేరే కారణాలున్నాయి. ఈ ఋణభారంవల్ల దేశంలో విపరీత పరిణామాలు ఏర్పడుతున్నాయి. అభివృద్ధిని చెందగోరుతున్న దేశం, అధికోత్పత్తిని సాధించాలనుకుంటున్న దేశం వ్యవసాయంలో పాత పద్ధతులను వదిలిపెట్టి అధునాతనమైన శాస్త్రీయ పద్ధతులను అవలంబించవలసి ఉన్న దేశం ఈ ఋణ భారం మూలంగా పెట్టుబడికే అంగలార్చి బాధపడవలసి వస్తున్నది. ఈవిధంగా ఈ గ్రామీణ ఋణభారం ప్రధాన సమస్య అవుతున్నది. అంతేగాక భారతదేశంలో అప్పుచేస్తే వడ్డీ ఎక్కువగా ఉంటుంది. ఆ ఋణ బాధనుంచి బైట పడటమే కష్టమై పోతుంది.

రైతుకు వ్యవసాయంతప్ప తదితర వ్యాపారమూగాని ఉద్యోగమంటూ లేకపోవడంచేత ఆ రైతు వడ్డీ వ్యాపారి వస్తువులు అమ్మేవాడు, సరకులు కొనేవాడు అయి కూర్చుంటున్నాడు. వడ్డీ వ్యాపారి సమాజంలో ఉన్నత స్థానంలో ఉండటం, చదువుకున్నవాడు కావటం కూడా అతని స్థితికి బలాన్ని చేకూరుస్తున్నాయి. నీవి అనేది భ్రష్టమైపోయింది. ఏకవచనంగా అంటే వడ్డీ వ్యాపారులు మాత్రమే ఖాతాలను వ్రాస్తూఉంటారు. అంకెల్లో ఒకటి, రెండు చమత్కారాలు చేస్తే రైతు చేసిన అప్పు తీరటమంటూనే ఉండదు. ఈ కారణంచేత భారతదేశంలో రైతు ఋణగ్రస్తుడు కావట మన్నది శాశ్వత వ్యవహారమైపోయింది. గ్రామీణపు పెట్టుబడి చాలా భాగం వడ్డీ వ్యాపారుల చేతుల్లోకి పోతున్నది. ఇట్లా సంపాదిస్తున్న డబ్బు తన దగ్గర వూరికే మూల్గుతూ ఉండటం యిష్టంలేక ఆ వడ్డీ వ్యాపారస్థుడే రైతుల దగ్గరకు వెళ్ళి అప్పులు తీసుకోండి అని బ్రతిమాలి ఇస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అసలు జ్ఞానం లేని వాడు, విద్యాగంధం అంతగాలేని వాడు అయిన రైతు అతని చేతుల్లో పడిపోతున్నాడు. ఈ సమస్యను పరిష్కరించాలంటే వడ్డీ వ్యాపారస్థుల చేతుల్లో ఉండే డబ్బుకు ఇతరత్రా పెట్టుబడులకు వీలైన మార్గాలను ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఆ డబ్బును గ్రామాభివృద్ధి కృషికే పెట్టించవచ్చు. గ్రామాల్లో తగిన నాయకత్వం లేకపోవడం వల్ల కూడా రైతులు దెబ్బ తింటున్నారు. రైతుల మధ్య గ్రామాలలో ఉండే పన్నకారు పారిశ్రామికుల మధ్య స్వయం సహాయ సమితులను ప్రోత్సహిస్తే, ఈ సమస్య చాలా వరకు తీరుతుంది. ఇటువంటి సమస్యను పరిష్కారం చేయటం కోసమే ఆదిలో సహకారోద్యమం ఉద్దేశింపబడింది.

గ్రామీణ ఋణగ్రస్తతను, ఘోరమైన పేదరికాన్ని అధ్యయనం చేసి, సిఫారసులు, సలహాలు ఇవ్వటానికి ఏర్పడిన కమిటీలు, సంఘాలు, సర్వేలు, సర్వేలు ఎన్నో ఎన్నెన్నో జరిగాయి. ఇవన్నీ ఒక్కటే మాట చెప్పాయి. ఆ మాట ఏమంటే ప్రభుత్వం అదుపు ఎక్కువ కావలసిన అవసరము, అక్కరపు సంఘాలను ఏర్పాటు చేయవలసిన అవసరమూ సంఘాలను ఏర్పాటు చేయవలసిన అవసరమూ ఎంతైనా ఉంది. ఇట్లా చేస్తే ఈ ఉద్యమం ముందు సమీకరించుకోవటానికి, చక్కని మార్గంలో పెట్టడానికి వీలు లభించి తర్వాత పన్నతికి మార్గాలు సిద్ధమవటానికి అవకాశం ఏర్పడుతుంది.

ప్రభుత్వానికి ఉన్న ద్రవ్య సంబంధమైన బడ్జెటువల్ల, ఆర్థిక రంగంలో ఏర్పడ్డ ఒక విధమైన శూన్యం వల్ల, వ్యవసాయంకన్నా ఆర్థిక వ్యవస్థల్లో పరివర్తన పరిస్థితులు కొనసాగుతూ ఉన్నందువల్ల, భారతదేశంలో ఈ గ్రామీణ ఋణగ్రస్తతకు సంబంధించిన సమస్య ఇప్పటికున్నట్లే పరిష్కారమయ్యే అవకాశం కన్పించదు. గ్రామాలలో పూర్వం ఉండే నూనె, నిమ్మరసపుపద్దతులు పోయి ద్రవ్యవినిమయపు పద్ధతులు అమలైపోతున్నాయి. మార్కెటు కోసం పంటలుపండించబడుతున్నాయి. వ్యవసాయంలో పాటీ హెచ్చింపు పనితో భూములలో వ్యాపారం అధికమైంది. కూలీలు పెరిగాయి. భూమి లేని జనం అధికమైంది. ఇన్ని జరిగినా పూర్వపు ప్రతిబంధకాలు తొలగుతున్న జాడ కన్పించటం లేదు. అవి తీవ్రమవుతున్నాయి. ఈ అన్ని సమస్యలకు శాస్త్రీయమైన పద్ధతులలో పరిష్కారం చేయవలసి ఉంటుంది. సహకారోద్యమం విస్తృతం కావాలన్నా, విస్తృతమైన పెంపొందాలన్నా ముందు సమస్యలు పరిష్కారం కావాలి.

సహకారోద్యమం ఉద్దేశ్యాన్ని చెందటానికి అభ్యుదయదృష్టితో పడటానికి ప్రభుత్వం ఇప్పటికే చాలా చేసింది. అయితే సహకార సంఘాలు ద్రవ్యాధారాలు, కోసం ప్రభుత్వం మీద ఆధారపడటం ఆ ఉద్యమానికే ప్రతిబంధకం, చెరుపు అవుతుందని ఇతర దేశాలలో ఈ ఉద్యమపు అనుభవంవల్ల తేలింది. సహకారోద్యమంలో స్వయంపోషణం ప్రధాన ధర్మం. గతితో నుంచి డబ్బు పుట్టించాలనే పద్ధతి ఇందులో పని చెయ్యదు. పొదుపు, పరస్పర సహాయం నిజాయితీ, నమ్మకం—ఇవన్నీ ఈ ఉద్యమపు విజృంభణానికి అవసరమైన దినుసులు. సహకార పరపతి ఉద్యమంయొక్క వ్యాప్తి, అధికారులు చేసే కృషి మీదగాక లబ్ధిదారులు చేకూర్చే అంశ మీద ఆధారపడి ఉంది. ఆర్థికమైన అసమర్థత, పంపకపోవుట, గ్రామ సీమల్లో లభించిన లొంగబెట్టడం, విద్యను వ్యాప్తిలోనికి తీసుకుని రాజటం, విద్యయొక్క ప్రమాణాలను పెంచటం మొదలైన వాటి మీద కూడా సహకార పరపతిఉద్యమం యొక్క యోగక్షేమాలు ఆధారపడి ఉంటాయి.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

ప్రజలు విరివిగావాడే వస్త్రాలమీద కంట్రోలు

త్వరలో అమలుకు ప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ, జులై 28: జన సామాన్యం ఎక్కువగా ఉపయోగించే వస్త్రాల రకాల మీద, ఉత్పత్తి కంట్రోలు, ధర కంట్రోలు చర్యలు అమలు జరపటానికి సంబంధించిన ప్రాథమిక కార్యకలాపాలు వచ్చే కొద్ది వారాల్లో పూర్తికాగలవని భావించబడుతున్నది.

టెక్స్‌టైల్—జవుళి వ్యవహారాల కమిషనర్, లన నిపుణులతోను, జవుళి రిశ్రమకు చెందిన నిపుణులతోను అప్పుడే సంప్రదింపులు ప్రారంభించారు.

ఈ కంట్రోళ్ళు సమర్థంగాను, సాఫీగాను పనిచేసేటట్లు ప్రభుత్వానికి సలహా యివ్వటానికి వీలుగా యీ పరిశ్రమకు సంబంధించిన అన్ని వర్గాల ప్రతినిధులతోను— పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు, కార్మికులు, వాడకపు దారులలో ఉన్నతస్థాయిలో ఒక సలహా సంఘాన్ని నియమించేందుకుగూడా కృషి జరుగుతున్నది.

ప్రాథమిక చర్యలు ముగిసిన పిమ్మట ఉత్పత్తి, ధరల కంట్రోలుకు సంబంధించిన సమస్త సాంకేతిక విషయాలను ఖరారుచేసే నిమిత్తం కేంద్ర వాణిజ్యశాఖ ప్రతినిధులు, జవుళి పరిశ్రమలో సంప్రతింపులు జరుపుతారు.

మిల్లు వస్త్రాల టోకువ్యాపారస్థులు, టోకు, చిల్లర—రెండురకాల వ్యాపారము చేసేవారు. చిల్లర పర్తకులు—యీ మూడు వర్గాలకు చెందిన పది సంఘాల ప్రతినిధులు, గత పదిరోజులుగా వాణిజ్యశాఖ సీనియర్ ఉద్యోగులతో చర్చలు జరిపిన మీదట తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ జవుళి పరిశ్రమకు, వ్యాపారస్థులకు సంబంధించినంతవరకు ఏ విధమైన కంట్రోలు విధించనవసరంలేదని సూచించారు.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు, వీరికి సమాధానం చెపుతూ, కేవలం కంట్రోలు జేసుకుంటే చేతులు, ప్రజలు విరివిగా ఉపయోగించే జవుళిరకాలు, పేద ధరలకు, కావలసినంత మొత్తాల్లో వాడకపు దారులకు లభిస్తాయనే భావంమీద ప్రభుత్వం ఆధారపడజాలదని తెలిపారు.

అధినాయక సమావేశం

బాన్ జులై 28: పశ్చిమ జర్మనీ రక్షణ అధినాయకుల సమావేశానికి ఛాన్సలర్ ఎర్హార్డ్, ప్రధాని స్ట్రోస్‌లు నేడు తమ తమ సంసిద్ధతలను ప్రకటించారు.

పదేపదే రాయోత్సవాలు ప్రభుత్వ సైన్యాల దాడి

—ఆయుధాలు కైవసం

వియాంటియేన్, జూలై 28: లువాంగ్ ప్రభాంగ్ సమీపంలో రాయితో కలిసి మార్గంలో ప్రభుత్వ సైన్యాలు పథాలోలాగా పరాలపై విజయవంతంగా దాడిచేసినట్లు సైన్యం లోని ఉన్నతవర్గాల ద్వారా విన్న తెలియవచ్చింది.

ప్రభుత్వ సైన్యాలు ఆ మార్గంలో సుమారు 12 మైళ్ళ ప్రాంతాన్ని దమ్ స్వాధీనం చేసుకున్నాయని, 22 మందిని ఖైదీలుగా పట్టుకున్నాయని, ఆయుధాలు, ఆయుధసామగ్రిని స్వాధీనం చేసుకున్నారని వారు తెల్పారు. ప్రభుత్వసైన్యాలు రెండు రోజులక్రితం ఈ దాడులు ప్రారంభించాయి.

ఈ సైన్యాలు రటన్నపశం సేనాని జనరల్ కాంగ్‌లెక్రింద పనిచేసే మూడు బేటాలియన్లు, మితవాదపక్షం సమకూర్చిన 1800 మంది పటాలం—రేపు ఈ దాడి కార్యక్రమంలో రెండుమట్టాన్ని ప్రారంభిస్తారు. వారు వాంగ్ యింగ్‌కు పశ్చిమంలో, ఉన్న ముయాంగ్ కాసీలోని పశోట్‌లనో పథాన స్థావరంపై దాడిచేసే ఉద్దేశంతో ఉన్నారని తెలుస్తున్నది.

భారత్‌కు బ్రిటిష్ ఫ్రిగేట్ల సరఫరా

కామన్స్‌లో ప్రశ్నలు: సర్ హ్యూమ్ సమాధానం

లండన్, జులై 28: భారతదేశానికి ఫ్రిగేట్ నౌకల సరఫరాను గురించిన వ్యవహారం నేడు కామన్స్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావికి వచ్చింది. ఆ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ—ఈవ్యవహారం అంతా బ్రిటిష్ భారత్‌కు ఇచ్చిన ఆర్థిక, సైనిక సహాయాల మధ్య తులనాత్మకతకు సంబంధించిన సమస్యలను లేవదీస్తున్నదని ప్రధాని సర్ హ్యూమ్ సమాధానం ఇచ్చారు.

ఈ ఫ్రిగేట్ల సరఫరాను గురించి భారత ప్రధానినుంచి వచ్చిన అభ్యర్థనకు బ్రిటిష్ ప్రధాని ఏమి సమాధానం ఇచ్చారు అని కార్మిక సభ్యుడు శ్రీ జాన్‌స్టోన్‌కోరారో ప్రశ్నించారు.

భారత ప్రధాని ఈ విషయమైన తనకు సలహా అభ్యర్థనను చేసుండలేదని సర్ హ్యూమ్ సమాధానం ఇచ్చారు.

ఈ ఫ్రిగేట్లకోసం భారతప్రభుత్వం ఒక బ్రిటిష్ కంపెనీతో బేరాలు చేస్తున్నది. భారత దేశంలో ఈ ఫ్రిగేట్లను నిర్మించాలన్న ఉద్దేశంతో ఈ బేరాలు సాగుతున్నాయి. ఈబేరాన్ని బ్రిటిష్ మంత్రివర్గం పరిగణిస్తున్నది అయితే ఇందుకు 13660000 పౌను స్టెర్లింగులు అవసరం అవుతాయి. ఆ డబ్బును తనసహాయ రూపంలో చేకూర్చవలసిందిగా భారతప్రభుత్వం కోరింది అని సర్ హ్యూమ్ తెలియజేశారు.

మహారాష్ట్రలో అవిశ్వాస తీర్మానం ఓటమి

బొంబాయి జులై 28: మహారాష్ట్ర మంత్రిమండలిపై ప్రతిపక్షంతెచ్చిన అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది. తీర్మానానికి అనుకూలంగా 32 ఓట్లు ప్రతికూలంగా 182 ఓట్లు పడ్డాయి.

నాగభూమిలో శాంతిస్థాపన

చర్చలకు ప్రారంభపదిక: ఖుసాయిదా పైఒప్పందం

కొహిమా, జులై 28: నాగభూమిలో సమస్యలు అంచనా మొదలుకుని శాంతి భద్రతల పునఃస్థాపించే నిమిత్తం శాంతి చర్చలు ప్రారంభించేందుకు వీలుగా ఒక ఖుసాయిదా పత్రాన్ని రచించడానికి నాగాని దోహదాయకులు—ప్రభుత్వ ప్రతినిధి వర్గం మధ్య స్థిరపడుతున్న అవగాహన కుదిరింది.

నాగభూమి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ విషయాలు వివరించి తెలుపుతారు. తుది ముసాయిదాలో ఇంకా కొన్ని అంశాలపై చర్చలు జరుగవలసి వున్నదన్నారు. ఇందుకు గాను అజ్ఞాతంలో వున్న నాయకులను కలిసి మాట్లాడడానికి శాంతి ప్రతినిధి వర్గం ప్రయత్నిస్తున్నది. వారంరోజులలో వారిని కలిసి చర్చించవలసిన అవసరం ఈ ప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారు. ఈ కొద్ది అంశాలపైనా కూడా వ్యవధిలో సంతృప్తికర సంధానాలు జరుగుతాయి. విశ్లేషణాయకులను సుముఖతగా అనిపిస్తే అనుమతిస్తారాలు వార్తావారుల ద్వారా బయటపడినవి.

శాంతి ప్రతినిధివర్గంలో అస్సాం—నాగభూమి గవర్నరు శ్రీ విష్ణు సహాయ్ కూడా పాల్గొంటారు.

అస్సాం ముఖ్యమంత్రి చాలీహా మైకేల్ స్కాట్ సాల్గొన్నారు. గత కొద్దిరోజులుగా నాగభూమిలో ఎక్కడా విధ్వంసక కార్యకలాపాలు సాగలేదు.

చంద్రమండలానికి మరో అమెరికన్ రాకెట్

కెమెరాతో ప్రయోగం

కేప్‌కెనెడీ, జులై 28: చంద్రమండలం ఉపరితలం ఛాయాచిత్రాలు తీసేప్రయత్నంలో అమెరికా నేడు కెమెరా అమర్చబడిన రేంజర్ రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రయోగించింది. ఇది చంద్రమండలం వల్మదిక్కుకు చేరుకుంటుంది. దూరం 230992 మైళ్లు. అక్టోబరు ఉదయం ఛాయాచిత్రాలు తీయబడగలవని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. 1120 మైళ్ళఎత్తునుంచి ఇది భూమిపై 600 గజాలవిస్తీర్ణానికు కనుపిస్తాయి. వేలాదిచిత్రాలు తీయబడగలవని కూడా ఊహిస్తున్నారు.

అట్లాంటిక్‌పై 115 మైళ్ళఎత్తున ఒక చోట కక్ష్యలో ఈ రాకెట్, రేంజరు కలుసుకున్నవి. నేడు ప్రయోగించినది. 386000 పౌండ్ల అట్లాస్ అజెనా రాకెట్. ఐదేళ్లలో చంద్రమండలానికి పంపే అమెరికన్ పథకంలో ఇది మరొక ప్రయత్నం.

మద్రాస్, జులై 28. జలార్ పేట బెంగుళూరు శ్యాన్‌లో కుప్పం, గుడుపల్లి స్టేషనులమధ్య రైళ్ల సరాసరి రాపోలు మరల ప్రారంభమైనాయి. కుప్పంగ్గర బెంగుళూరు మెయిల్ ఇంజను పట్టాలు తప్పినందున నిన్నరాత్రి రాకపోకలకు ఆటంకము ఏర్పడింది. ఆ రై

ఆహారధాన్యాలఅంతరమండల రవాణాపైనిర్బంధాలసడలింపు

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన: పరిస్థితి అదుపులో ఉన్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, జులై 28: వచ్చే పంట సమయం నాటికి, ఆహార ధాన్యాల అంతరమండల రవాణా మీదగల నిర్బంధాలను సడలించే విషయమై తాను చాలా శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీకార్యవర్గ సమావేశంలో వెల్లడించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతానికి యీ నిర్బంధాలను సడలించటం సాధ్యం కాకపోవచ్చునని ఆయన తెలిపారు.

దేశంలో యీనాడున్న ఆహారపరిస్థితిని త్వరగా పరిస్థితిని పర్యవేక్షించటానికి ఏర్పాటు చేయబడిన యీ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు శ్రీ కె. సి. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఆహారసమస్య, ధరలపెరుగుదల రెడ్డికి సంబంధించిన వివిధ అంశాలను వివరించి చెప్పవలసిందిగా సభ్యులకోరారు.

ధరలకు తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యలను గురించి చర్చించేందుకు 'అతిత్వరలో' మరో సమావేశం జరపాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఈ సమావేశంలో ఆహారమంత్రి, దీనికి సంబంధించిన యితర కేంద్రమంత్రులుగూడా పాల్గొంటారని భావిస్తున్నారు.

ఆహారధాన్యాల పరిస్థితి గత సంవత్సరం కంటె యీ సంవత్సరం మెరుగుగా ఉన్నప్పటికీ యీ ఏడు మార్కెట్‌లో లభ్యమవుతున్న ధాన్యాల మొత్తం నిరుటికంటె తక్కువగా ఉన్నదని మంత్రి సూచించారు. ఈ విచిత్రమైన పరిస్థితికి అనేక కారణాలు—పెద్ద తత్పరిత్రదారులు, సరుకు దాచిపెట్టటం, మొదలైనవి—ఉండవచ్చునని ఆహారమంత్రి తెలిపారు. ఈ విషయాలన్నిటినీ ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ఏతో కొన్నిప్రాంతాల్లో మాత్రమే సరుకు దాచిపెట్టబడుతున్నట్లు కూడా పేర్కొనబడుతున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

గత మూడుమాసాల్లోను ధరల పెరుగుదల వేగంగా ఉన్నదీ చూపటానికి మంత్రి కొన్ని అంకెలను గూడా యిచ్చినట్టు తెలిసింది.

ఆహార పరిస్థితి బాగా అదుపులో ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు.

వ్యవసాయంలో అధునికమైన సాంకేతిక, శాస్త్రీయ క్రియలను ఉపయోగించటం ద్వారా దేశంలో ఆహారోత్పత్తిని ఏటా అయిదుశాతం చొప్పున పెంపుచేయటం సాధ్యమవే యాలని గూడా నిశ్చయించబడినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు. శాస్త్రీయ సాంకేతిక పరిశోధన ప్రయోజనాలు రైతులకు లభించని పక్షంలో అధికాహారోత్పత్తిని గురించి వ్యవసాయంలో విప్లవం తీసుకురావటం సాధ్యం కాదని ఆహార వ్యవసాయాల్లో విజ్ఞానశాస్త్రపాత్రమగురించిన ఒకగోష్ఠిని ప్రారంభిస్తూ మంత్రి విశదంచేశారు.

ఆహారోత్పత్తిని వృద్ధి పరచటానికి రైతులు కొనసాగిస్తున్న కృషిలో వివిధ అధునిక శాస్త్రీయ విధానాలను ప్రచారంలోకి తేవలసినదిగా వ్యవసాయ శాస్త్రజ్ఞులకు విజ్ఞప్తి చేశారు.

నిలవచేయటానికి రవాణాకు అధునికమైన పద్ధతులు కేవలంపల్ల ఆహారధాన్యాలు విపరీతంగా దుబారా అయిపోతున్నాయని, యీ రంగంలో గూడా శాస్త్రీయ విజ్ఞానశాస్త్రాలు ప్రముఖ భూమికి నిర్వహించగలవని మంత్రి వివరించారు.

తమ పనిని సవ్యంగా చేసుకుపోవటానికి స్వేచ్ఛలేదని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారన్నారు.

మహారాష్ట్ర మద్య నిషేధ మంత్రి

పదవినుంచి తొలగించాలని అధిష్ఠానవర్గం ఆదేశం

బొంబాయి జులై 28: మహారాష్ట్రి మద్యనిషేధ మంత్రిపై వల్లమాలిన్న తీవ్ర ఆరోపణలు వున్నందువల్ల ఆయన్ను ఆపదవిలోంచి తొలగించవలసిందని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ముఖ్యమంత్రి శ్రీ నాయక్‌ను ఆదేశించినట్లు తెలుస్తున్నది.

ఈ మంత్రిపేరు శ్రీ నలవ్‌సుగర్. ఈ మధ్య ఈయన భార్య తనభర్త వ్యభిచారం చేస్తున్నాడని, తానెవర్ని తన్ని నానాబాధ పెడుతున్నాడని పత్రికలలో ఒక ప్రకటన వేసింది.

ఈయన తనభార్యను నానామాటలనీ ఆమెచేత ఏదో కాగితంమీద సంతకం చేయించుకున్నట్లు చెప్పబడుతున్న పత్రాన్నీ కూడా పత్రికలు ప్రకటించాయి. ఆమెకు దెబ్బలు తగిలినట్లు డాక్టరు ఇచ్చిన సర్టిఫికెట్ ప్రతిని గూడా ప్రకటించాయి.

శ్రీ నలవ్‌సుగర్ అక్కోట్‌బిల్లావాసి. ఆ జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు గూడా ఈయన్ను గురించి పరిగ్గా భావించడంలేదు.

ఈ మంత్రి మనస్సు అలా ఏవిధంగా వుంటుందంటే: ఎప్పుడూ తన భవిష్యత్తును గురించి జోస్యం చెప్పించుకుంటూ వుంటారట. ఇటువంటి ప్రీర్యాదులుగూడా కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి చేరాయి.

శ్రీ చవాన్ కూడా శ్రీ నాయక్‌తో ఈ మంత్రిసంగతి మాట్లాడారని, అధిష్ఠానవర్గం తమకు అభిప్రాయం ఏమిటో తెలియజేశారని తెలుస్తున్నది.

సుప్రసిద్ధ అమెరికన్ విద్యావేత్త, రచయిత అయిన డా॥ జేమ్స్ బి. హాల్ ఇజీవల ముద్రాసువచ్చి శ్రీనివాసశాస్త్రి మందిరంలో ప్రవచనంగించారు.

కాశ్మీర్‌లో జన వాక్య సేకరణ

ఫ్రంట్ మొండిపట్టు

శ్రీనగర్, జులై 27: జమ్ము-కాశ్మీర్ భవితవ్యాన్ని నిర్ణయించేందుకు స్వేచ్ఛగా, న్యాయంగా జనవాక్యం సేకరించటం ఒక్కటే "కాశ్మీర్ వివాద పరిష్కరణకు ప్రజాస్వామిక మార్గమని నేడు ఇక్కడ జమ్ము-కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ ప్రత్యేక సమావేశం ఆమోదించిన విధాన ప్రకటన పేర్కొన్నది.

సాయుధ సంఘర్షణకు ఇది ఒక్కటే ప్రత్యామ్నాయమార్గమని కూడా తెలియజేసింది.

ప్లెబిసైట్ ఫ్రంట్ ప్రతినిధుల మహాసభ నేటి నుంచీ మూడురోజులుగా జరుగుతోంది. రేపు కూడా అది కొనసాగుతుంది.

కాశ్మీర్ విషయమై ఇప్పుడు నెలకొనిఉన్న ఉపద్రవస్థితిలో, భారత-పాకిస్తాన్‌దేశాలమధ్య జేర్పిక్తలకు దారితీసిందని ఆప్రకటన తెలియజేసింది.

కాశ్మీర్‌పై వివాదం ఈ ఉభయదేశాలకు అందోళనకరంగా పరిణమించటమేకాక, వాటి ఆర్థిక, సాంఘిక, రాజకీయ వ్యవస్థలను దెబ్బతీస్తాందని, కాశ్మీర్‌మూలంగానే భారతజేశం లోని ముస్లిం అల్పసంఖ్యాకవర్గం తమకు "భద్రతలేదన్న" భావానికి వచ్చిందని కూడ ఆప్రకటన పేర్కొన్నది.

పారిశ్రామిక కార్మికులకు కో-ఆపరేటివ్ స్టోర్స్

కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య సూచన

బెంగుళూరు, జులై 28: చాలామంది కార్మికులు పని చేస్తున్న పారిశ్రామిక సంస్థల వారు యింకా ఎక్కువగా కో-ఆపరేటివ్ స్టోర్సు బ్రాంచీలను ప్రారంభించడం అవసరమని కేంద్ర ఉద్యోగ, కార్మిక శాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్య నొక్కి వక్కాణించారు.

నిన్న ఇక్కడ జరిగిన ప్రభుత్వరంగంలోని సంస్థల అధిపతుల మూడవ సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ సంజీవయ్య యింకా ఇలా అన్నారు.

"ఒక్కొక్కదానిలో 300 మందికిపైగా కార్మికులు పనిచేస్తున్న, ప్రభుత్వరంగంలోని సంస్థలలో 78 శాతము సంస్థలు కో-ఆపరేటివ్ స్టోర్స్ లేదా చౌకధర దుకాణాలను ఏర్పాటు చేశాయి. పైగా పేటుబంగంలో 50 శాతము సంస్థలుమాత్రమే కో-ఆపరేటివ్ స్టోర్స్ లేదా చౌకదుకాణాలను ఏర్పాటు చేశాయి. కో-ఆపరేటివ్‌స్టోర్స్ పథకంలో ముఖ్యాంశాలు రెండు (1) జాబితా యిచ్చేపద్ధతిన సరుకుల విక్రయం. (2) ఈ కో-ఆపరేటివ్ స్టోర్స్‌లో 'యాజమాన్యం' వారు పాల్గొనడం: ఆర్థికసహాయం చేయడం."

సాధ్యమైనంతత్వరలో, సాధ్యమైతే వచ్చే రెండు మూడు నెలల్లో కో-ఆపరేటివ్ స్టోర్స్‌ను యింకా ఎక్కువగా 95 శాతము సంస్థలకు విస్తరించేట్లుగా చూడటము చాలా ముఖ్యము.

ప్రభుత్వరంగంలోని కొన్ని సంస్థలలో యిప్పుడు కార్మికులు తమ కష్టనిష్ఠూరాలను వెలుబుచ్చేందుకు వాటినివారణకు ఒక పద్ధతి అందుబాటులో లేదు. ఇలాంటి సంస్థలన్నిటిలో కేంద్ర ఉద్యోగ, కార్మికశాఖ రూపొందించి పంపిన పద్ధతిని ప్రతి దిగా, ఒక పద్ధతిని సిద్ధపరిచితే 6 నెలలోగా ఏర్పాటు చేయాలి. ఈ పద్ధతిని అనుసరించేందుకు కార్మికులు చాలా శ్రద్ధచూపుతున్నారు."

ప్రభుత్వరంగంలోని సంస్థల ప్రతినిధులు కొందరు కో-ఆపరేటివ్ స్టోర్స్‌ను ఏర్పాటు చేయడంలో ఎదురవుతున్న యిబ్బందులను తెలియజేశారు. న్యాయమైన ధరకు సరుకుల పంపిణీ ఒక యిబ్బందిగా తెలియజేశారు.

అదే ధంగా, కార్మికులు కష్టనష్టాలను తెలుపజేసు వి వాటిని నివారించుకు సేందుకు ఒక పద్ధతిని ఏర్పాటుచేయడంలో 'అంబుడ్స్‌మన్' నెరుధ్యాలు అడ్డంకిగా వుంటున్నవని తెలియజేశారు.

శలవు, తత్సంబంధమైన విషయాలకు సంబంధించిన సమస్యా నిబంధనలను రూపొందించేందుకుగాను ఒక సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు సమావేశం నిర్ణయించింది. ఈ సంఘంలో—ప్రభుత్వ రంగంలోని సంస్థల, ఉద్యోగశాఖల ప్రతినిధులు వుంటారు.

నిన్నమధ్యాహ్నం జరిగిన సమావేశంలో ప్రణాళికా సంఘం సభ్యుడు డా. వి. కె. ఆర్. వి. రావు మాట్లాడుతూ, పారిశ్రామిక కార్మికులలో ప్రభుత్వరంగం సంస్థలలో తాము కూడా భాగస్వాములమనే భావం కల్పించటమెలాగన్న విషయాన్ని పరిశీలించేందుకు ఒక 'చిన్న బృందాన్ని' ఏర్పాటు చేయవచ్చని సూచించారు. దీనిలో సాయుధ ప్రజాస్వామ్య స్థాపనలో ప్రభుత్వరంగంలోని సంస్థల పాత్ర ప్రాధాన్యతను నొక్కి వక్కాణించారు. ఇప్పుడు ఎంతమాత్రం అంగబలం కొఱవవున్నదీ. యాజమాన్య, యాజమాన్యేతర హోదాలకు ప్రస్తుతము, ముస్తుందు అంగబలం ఎంత అవసరమయ్యేది మదింపువేసే నిమిత్తము ప్రణాళికా సంఘంలో 'అంగబల విభాగం' ఏర్పాటు చేయబడుతుందని డా. వి. కె. ఆర్. వి. రావు చెప్పారు.

ఈ ఏడాది ఖర్చులో 70 కోటు పొదుపు

కమిటీతో నిమిత్తం లేకుండానే ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 28: ఈ ఏడాది ఖర్చులో సంకల్పించిన రు 70 కోట్ల కోతలూకు నిధులను రచించటానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఈసారి ఎప్పటిలా ఒక ప్రత్యేక సంఘాన్ని వెకొల్పటం లేదు.

ఈ ప్రతిపాదనను ఆర్థిక మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని, ఖర్చులను రు 70 కోట్లు తగ్గించే లక్ష్యదర్యను రూపొందిస్తున్నదని తెలుస్తున్నది.

ఇందులో ఎక్కువగా గృహనిర్మాణ ఖర్చు తగ్గించడం తప్ప, మితాసొమ్మును పొదా వ్యవహారాలయ్యే ఖర్చు ను తగ్గించి పొదుపు చేస్తారని అనుకుంటున్నారు. (న. పి. సి.)

పోర్చుగల్ రైలుప్రమాదంలో 89 మంది మృతి

ఓపోర్టో, జులై 28: గత్రాత్రి ఇక్కడికి సమీపంలో జరిగిన రైలుప్రమాదంలో 89 మంది మరణించినట్లు పోర్చుగల్ లోని మంత్రి డా. వెలోడీ కార్యాల్లో ప్రకటించారు.

అంత్యక్రియం ఈ ప్రమాదంలో 103మంది మరణించినట్లు కొన్నివార్తలు వచ్చాయిగాని అవి సరికావని ఇప్పుడు తెలుస్తున్నది.

ఈ ప్రమాదంలో 78 మంది క్షతగాత్రులైనారట.

ఆంధ్రప్రదేశ్ కుదేశంలో అగ్రేసర స్థానం

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి అభిలాష: జన్మదినోత్సవసభలో పలువురి అభినందనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 28: "భారతదేశములో ఆంధ్రదేశము అగ్రేసర రాజ్యముగా అలరారనలెనని మనము అభిలషించుచున్నాము. సర్వమతములు, సకల కులముల ప్రజలు సుఖశాంతులతో నర్తిల్లి సమన్వయ దృక్పథముతో మెలగగోరుచున్నాము. ఇది కేవలం ఒక వ్యక్తివల్ల కాని, ఒక ప్రభుత్వము వల్ల గాని సాధ్యమయ్యేది గాదు. సర్వ ప్రజల సహకారమువల్లనే అది సాధ్యము. ప్రజాసేవకు ఇతోధికముగా నా జీవితమును పునః అంకితము చేయుటకు తగిన శక్తియుక్తులను ఆ పరమేశ్వరుడు ఇవ్వవలెనని నా జన్మదినోత్సవ శుభ సమయమున ప్రార్థిస్తున్నాను," అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం వారి 56 జన్మదినోత్సవ సందర్భమున నగర కాంగ్రెసు సంఘమువారు ఎస్జిబిషన్ క్లబ్‌లో ఇచ్చిన సత్కారవిందు సందర్భమున ప్రసంగిస్తూ చెప్పారు.

శాసన పరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కాంగ్రెసు, నగరపాలకసంఘము అనేక పౌరాణ్య, సాంఘిక కార్యక్రమసంస్థలవక్షాన ముఖ్యమంత్రికి పుష్పమాలలు పుష్కలంగా సమర్పించబడినవి. అనేకమంది పురప్రముఖులు సభను అలంకరించారు.

నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యర్రం సత్యనారాయణ ముఖ్యమంత్రికి, అతిథులకు స్వాగతమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి దేశానికిచేసిన సర్వతోముఖమైన సేవను కీర్తిస్తూ వారు చిరకాలం వర్ధిల్లి ప్రజలకు ఇతోధికమైన సేవలందించగలరని ఆశించారు.

శ్రీ కె.వి.రంగారెడ్డి, శ్రీ పి. వెంకటస్వామి, శ్రీ కె. ఎల్. నరసింహారావు, శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి, శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ కె. రాజారెడ్డి, శ్రీ కె. రాజగోపాలాచారి, శ్రీ పి. వి. రామస్వామి అయ్యర్ వగైరా పెద్దల పలువురు వ్యక్తులు వచ్చి ప్రసంగించారు. ఆ తరువాత ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి సభకు సమాధానమిస్తూ ఇలా చెప్పారు: "శ్రీ బ్రహ్మానందరెడ్డి క్రీడాభిమాని. ఆటలో బంతి మన స్థానములోవుండి మనవంతు వచ్చినప్పుడే ఆడాలిగాని అందరిలాగ మనమే ఆడాలి అన్న ఆత్రం ప్రదర్శించడము మంచిదిగాదని హితవు ఇచ్చేవారు. ఆయన నిపుణుడిస్తిన సిద్ధాంతం. ఏదీ గమనించనట్లే కనిపిస్తారు. కాని ఆరుమాసాల అనంతరం కదిలిపోతే ఆయన గ్రహించాడీ, లేనిదీ మనకే తెలుస్తుంది. మన మనస్సుల్లో వున్న భావాలు మనముఖంలో కనిపిస్తే ఆ నాయకత్వానికి లోపముగా ఆయన భావిస్తారు. ఎంత అప్రియమైన విషయమైనా దానిని గూర్చి తొందరపడక మొహంలో నిండు తనంతో నవ్వు గోచరిస్తూనే వుంటుంది.

'శ్రీశైలం అంటేను, తిరుపతి వెంకటేశ్వరుడంటేను ఆ దంపతులకుగల భక్తి, తాత్పర్యములు అపారములు. దేవాలయాల అభివృద్ధియందు వారు పెచ్చు శ్రద్ధ చూపిస్తున్నారు. దేశం అంతా నాది అని భావించే శాల భావము కలవాడు. ప్రజానాయకుడు. వీరికి ఇట్టిపదవి లభించనున్నదని కర్నూలులో ఎన్నడో శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు. అది వాస్తవమైనది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌కు అగ్రేసర నాయకత్వాన్ని నుపిం. ఆంధ్రప్రజల అభ్యున్నతికి భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ అభినందనలు తెలిపారు. జనగణమన గీతాలాపనతో సభ ముగిసింది.

తెలంగాణాలో మంచినీటి వసర్లు

30 మునిసిపాలిటీలలో అమలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 29 తెలంగాణా ప్రాంతంలో రు 191 లక్షల ఖర్చుతో 30 పట్టణ మునిసిపాలిటీలలో మంచినీటిపథకాలు అమలును ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు మంజూరుచేసింది. ఈ ఖర్చును తెలంగాణాప్రజలు భరిస్తారు.

నీటి సరఫరాపథకము నిర్మాణమునకు అయ్యే ఖర్చులో 75% గ్రాంటుగాను, 25% అప్పుగాను ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు అధికారప్రతినిధి ఒకరు చెప్పారు.

వచ్చే ఏడాది రు 207 లక్షల ఖర్చులో పట్టణ మునిసిపాలిటీలలో మరో 28 పథకాలు అమలు జరుపదలచినట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో అవిశ్వాస తీర్మానాలు

కలకత్తా, జులై 28: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టే నిమిత్తం వచ్చిన నాలు తీర్మానాలపై చర్చకు శాసనసభ అనుమతి ప్రసాదించింది. ఇందులో ఒక తీర్మానం శ్రీ జ్యోతిబసుపేర వుంది

వీటిపై చర్చకు ఇంకా తేదీలు నిర్ణయించలేదు.

శాసనసభ వారంటును కోర్టులు పరిశీలించలేవు

సభాధిక్కార నేరం ఆరోపించివుంటే చాలునని సుప్రీంకోర్టులో శీర్వాయ్ వాదన

న్యూఢిల్లీ, జులై 28: న్యాయస్థానాల అధికారాలలోను గాడుంతా పార్లమెంటుకు తగు స్వేచ్ఛలదని అదే పార్లమెంటరీ హక్కుల యొక్క సారాంశమనియు. పి. విధానసభ న్యాయవాదిగా వ్యవహరిస్తున్న శ్రీ హెచ్. ఎం. సీర్వాయ్ నేడు సుప్రీంకోర్టు స్పెషల్ బెంచి ఎదుట వాదించారు.

యు. పి. శాసనసభకు హైకోర్టుకుమధ్య రాజ్యాంగ తగాదా గురించి తమ వాదన కొనసాగిస్తూ శ్రీ శీర్వాయ్ (ఇ. ఎస్ లో కామన్సుసభ కూడా అనేక వారంటులు పోలాల ద్వారా హక్కులను, ప్రత్యేక సౌకర్యాలను, సంపాదించుకున్నదని అనుంతి పూర్తిగా గుర్తెరిగిన మన రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగం 194 (3) అధికరణం ద్వారా సరిగా అవే సౌకర్యాలను, హక్కులను, రక్షణలను, ఇక్కడి రాష్ట్ర శాసనసభలకు కూడా ప్రసాదించారని, ఈ అధికరణం రాజ్యాంగంలోని మరే ఇతర అధికరణానికి నిబంధనలకు మూలాలకు, తోడిపి వుండలేదని చెప్పారు. ఇంకా ఇలా వివరించారు.

"కామన్సుసభ వ్యక్తిపైనయినా సభాధిక్కారనేరం వారంటు ద్వారా ఆరోపించవచ్చు. ఏ న్యాయస్థానమూ ఆ వారంటును పరిశీలించలేదు. ఏ ఆధారాన్ని, సాక్ష్యాన్ని, ఇందుకు ప్రాతిపదికగా తీసుకోలేదు. ప్రభుత్వ స్టాట్‌డేల్—హాన్సర్డ్ కేసులో—1836: 37—ఏమైంది? మిడిల్‌సెక్స్ షెరిఫ్‌పై స్పీకరు వారంటులో సభాధిక్కార నేరం ఆరోపించబడింది. అదేమిటో పేర్కొనబడలేదు. ఆ షెరిఫ్‌లు రిట్ ఆఫ్ హెబియస్ కార్పస్‌కోసం దరఖాస్తు చేశారు. తాము కోర్టు ఆదేశాలు అమలు జరిపిన వేరానికి తమకు జైలుశిక్ష విధించబడిందని వారు విన్నవించుకున్నారు. కోర్టుతీర్పులో ఆ షెరిఫ్‌లను విడుదలచేయ వీలులేదని, వారంటు అధారంగా వాళ్ళను జైలులో వుంచుతున్నట్లు తేలింది గనుక ఇక ఆ వారంటులో ఏముందో అవే అంశం పరిశీలించే హక్కు కోర్టుకు లేదని, తెలుపబడింది."

న్యా. సుబ్బారావు: సాధారణ వారంటు జారీ అయినప్పుడు ప్రత్యేక సౌకర్యం వున్నదీ లేనిదీ కోర్టులు ఎలా నిర్ణయిస్తాయి?

శ్రీ శీర్వాయ్: వారంటు స్వభావం ఏదయినా సభాధిక్కారనేరం ఆరోపించబడినప్పుడు ఇక దానిని గురించి కోర్టులు పరిశీలించ వీలు లేదు. కనుక అదేవిధంగా యు. పి. విధానసభ కూడా హైకోర్టు న్యాయమూర్తులను తమ ఎదుట హాజరువరచవలసిందిగా ఆదేశించే అధికారం కలిగి వున్నది.

"మే" రచించిన పార్లమెంటరీ ప్రాక్టీసు అంశాలను శ్రీ శీర్వాయ్ వివరించారు. కామన్సు సభ హక్కుల స్వభావం వగైరా గురించి వివరించాల్సిన అవసరం వున్నదన్నారు.

న్యా. సుబ్బారావు: రాష్ట్రపతి అడిగిన దానికి మనం సమాధానం ఇవ్వాల్సి వున్నది. ఆయన మారిస్తేగాని మనం ఇక్కడ మార్పు చేయలేం.

శీర్వాయ్: అసలు రాష్ట్రపతి నిదేశనలోని నిర్ణయిస్తారు."

బంజర్ల పంపిణీ

నిర్బంధాలు రద్దు: మంత్రివర్గ నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29: భూమి లేనివారికి బంజర్ల పంపిణీకి సంబంధించి 1962 జులై 24 న విధించిన నిషేధమును తొలగించాలని నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిశ్చయించింది.

ఇకనుంచి ప్రభుత్వ బంజరు భూములు భూమిలేని పేదలకు ఉచితముగా కేటాయిస్తారని, ప్రాజెక్టుల క్రింది ప్రభుత్వ భూములను మార్కెట్ విలువకు విక్రయిస్తారని మంత్రివర్గ సమావేశానంతరం అధికార ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఈ నిర్ణయాన్ని వివరిస్తూ అధికార ప్రతినిధి ఇలా చెప్పారు: "చైనా దురాక్రమణ జరిగినప్పుడు రెండు సంవత్సరాలక్రిందట బంజరు భూముల కేటాయింపుపై నిషేధం అమలు పరచబడింది. ప్రస్తుతపు పరిస్థితులను పరిశీలించి ప్రభుత్వము నిషేధాన్ని రద్దు చేయాలని నిశ్చయించింది. అయితే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో తగినంతభూమిని సైన్యం లోంచి తిరిగి వచ్చేవారికోసము ఆకట్టి వుంచుతారు. అదిపోగా మిగిలిన భూమినే భూమిలేని పేదలకు కేటాయిస్తారు. కుంతభూమిని రాజకీయ బాధితులకోసం వుంచుతారు. బంజర్లను కేటాయించుటలో శివాయి జమాదార్లకు నిషేధానికి పూర్వం సాగుచేస్తున్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. నాయి జమాదాలు ఎవరో రివిన్యూ శాఖ అధికారులు నిర్ణయిస్తారు."

హోమియోపతి

వైద్యముపై అతి ముఖ్యమైన తెలుగు పుస్తకము ఇటీవలే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, మద్రాసు వారిచే ప్రచురింపబడినది.

* హోమియోపతి పరిచయ గ్రంథము *

రచయిత: పి. రాజగోపాలరావు

180 పేజీలు కాలికో బైండు || ధర: రు. 3/- వి.పి.పి. రు. 1/- అదనం.

ఎం.ఒ. ద్వారా రు. 3/- పంపినవారికి రిజిస్టర్డ్ పోస్టులో ఒక కాపీ పంపబడును.

ఒక వెల దినములవరకు మాత్రము రు. 1/- పోస్టేజి ఉండదు.

Indian Institute of Homoeopaths, 6, Stringers Street, Madras-1

ఎన్నడూ పోల్చవద్దు...

దానివలన నిరాశకీ, నిస్పృహకీ అవకాశం ఏర్పడుతుంది! ఆ విధముగానే మెట్రిక్ తూనికలను, కొలమానాలను పాతవియైన సేరు, వీశ మొదలైన వాటితో పోల్చినా అంతే అవుతుంది. దానివలన మీ కాలం వృథాకావడమే కాకుండా మీరు నష్టపోవడంకూడా జరుగవచ్చును.

శీఘ్రతముగాను, న్యాయముగాను క్రయ విక్రయాలు జరుగడానికి

మెట్రిక్ మానాలను ఉపయోగించండి

DA 63/242

ఢిల్లీలో రష్యన్ భాషా సంస్థ

సోవియట్ భారతదేశాల అంగీకారం

మాస్కో, జులై 27: రష్యన్ భాషను, సాహిత్యాన్ని భారతీయులు అధ్యయనంచేయడానికి వీలుగా న్యూఢిల్లీలో రష్యన్‌భాషా సంస్థను నెలకొల్పడానికి రష్యా—భారతదేశాలు ఆమోదాన్ని కుదుర్చుకున్నాయి.

ఈ విషయాన్ని భారత విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు పత్రికావిలేఖరులగోష్ఠిలో వెల్లడి చేశారు. ఈ సంస్థ వచ్చే సంవత్సరం జులై నాటికి ఏర్పాటవుతుంది. ఇందులో మూడు సంవత్సరాల డిప్లొమాను ప్రారంభిస్తా. ఈ సంస్థను స్థాపించేందుకు 5 గురు రష్యనులు, 5 గురు భారతీయులతో ఒక బోర్డు ఏర్పాటుచేయబడింది.

రష్యాలో బాగా ప్రచారంలోవున్న పాఠ్యగ్రంథాలను, పాంతేతిక గ్రంథాలను తర్జుమా చేయాలని గూడా నిశ్చయించబడినట్లు శ్రీ చాగ్లా ఈ సందర్భంలో తెలియజేశారు.

రష్యాగూడా మాస్కోలో భారత భాషా సంస్థను నెలకొల్పుతుందని తాను ఆశిస్తున్నట్లు అయన పేర్కొన్నారు.

రష్యాలో బోధనాసంస్థలను పరిశీలన చేసే నిమిత్తం భారతనిపుణులు సెప్టెంబర్‌లో మాస్కోకు రానున్నట్లుగూడా అయన వెల్లడి చేశారు.

ఒకవిదేశీ విలేకరి కాశ్మీర్ సమస్యనుగూర్చి ఎత్తగా కాశ్మీర్‌రాష్ట్రం భారతదేశంలో భాగమైనదే అని భావిస్తున్నదని, అందువల్ల ఆ సమస్యనుగూర్చి ఇక్కడ చర్చించవలసిన అవసరం కల్గలేదని శ్రీ చాగ్లా చెప్పారు. ఈ సమస్యపై భారత్‌ను బలపరుస్తున్నందుకు రష్యా ప్రభుత్వానికి తాను కృతజ్ఞుడను, ధన్యవాదాన్ని తెలియజేస్తున్నానని అన్నారు.

భారత దేశంవల్ల రష్యా ప్రజలలో వున్న అభిమానాలు అన్నిటా గా ఆకర్షించాయని చెప్పారు. ఇది ప్రయోగాన్ని ఆశించి చూసినట్టిన్న ప్రేమగాదు. అదృష్టమైన ప్రేమ, అపమైన ఆదరణ అన్నారు.

ఈ పేదలబంధువు

మంత్రి శ్రీ మీర్ అహమ్మదలీఖాన్ ముఖ్యమంత్రి సామ్యవాద వ్యవస్థాపనకు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ విరుద్యోగం నివారణకు వారు జంటనగరాలలో ప్రారంభించిన పుద్యమాన్ని, పయోవృద్ధులకు ఉపకార వేతనాలు ఇచ్చే పథకాలను కొనియాడారు. భగవంతుడు వారికి ఇతోధికమైన ఆయురారోగ్యములను ఇవ్వాలని ప్రార్థించారు.

బ్రహ్మానందరెడ్డి గొప్పతనం

ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి పల్నాటి పోరుగడ్డ, వీరభూమినుంచి ఉద్భవించిన ముఖ్యమంత్రి ధైర్యసాహసాలను బుద్ధి ప్రాభవాలను స్తుతిస్తూ ఇలా చెప్పారు: "శ్రీ బ్రహ్మానందరెడ్డి క్రీడాభిమాని. ఆటలో బంతి మన స్థానములోవుండి మనవంతు వచ్చినప్పుడే ఆడాలిగాని అందరిలాగ మనమే ఆడాలి అన్న ఆత్రం ప్రదర్శించడము మంచిదిగాదని హితవు ఇచ్చేవారు. ఆయన నిపుణుడిస్తిన సిద్ధాంతం. ఏదీ గమనించనట్లే కనిపిస్తారు. కాని ఆరుమాసాల అనంతరం కదిలిపోతే ఆయన గ్రహించాడీ, లేనిదీ మనకే తెలుస్తుంది. మన మనస్సుల్లో వున్న భావాలు మనముఖంలో కనిపిస్తే ఆ నాయకత్వానికి లోపముగా ఆయన భావిస్తారు. ఎంత అప్రియమైన విషయమైనా దానిని గూర్చి తొందరపడక మొహంలో నిండు తనంతో నవ్వు గోచరిస్తూనే వుంటుంది.

'శ్రీశైలం అంటేను, తిరుపతి వెంకటేశ్వరుడంటేను ఆ దంపతులకుగల భక్తి, తాత్పర్యములు అపారములు. దేవాలయాల అభివృద్ధియందు వారు పెచ్చు శ్రద్ధ చూపిస్తున్నారు. దేశం అంతా నాది అని భావించే శాల భావము కలవాడు. ప్రజానాయకుడు. వీరికి ఇట్టిపదవి లభించనున్నదని కర్నూలులో ఎన్నడో శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు. అది వాస్తవమైనది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌కు అగ్రేసర నాయకత్వాన్ని నుపిం. ఆంధ్రప్రజల అభ్యున్నతికి భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ అభినందనలు తెలిపారు. జనగణమన గీతాలాపనతో స

వ్యవసాయరంగంలో సాంకేతిక విప్లవం

ఆహారావసరాలు తీర్చడానికి అవసరమని అశోక్ మెహతా సూచన

న్యూఢిల్లీ, జూలై 28: భారత శర్వతులు కృత్రిమపు ఎరువులు, క్రిమిసంహారకాలు వంటివి వాడడంతోనహా ఆధునిక వ్యవసాయ విధానాలను ఆచరిస్తారా లేదా అన్నవిషయం, లభ్యమయ్యే నదుపాయాలపైన, నప్లయిలపైన ఆధారపడి వుంటుందని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ పేర్కొన్నారు.

ఈ కారణంగా రసాయనపు కృత్రిమపు ఎరువుల ఉత్పత్తిని, క్రిమిసంహారక ఔషధాల ఉత్పత్తిని వృద్ధిచయ్యాలని చెప్పారు. ఇందుకు జాతీయ అభివృద్ధి మండలికూడా కృషిచేయ్యాలని కోరారు.

దేశంలోని ఉత్పత్తి మండలుల మహాసభకు శ్రీ అశోక్ మెహతా ప్రారంభోత్సవం జరుపుతూ సంప్రదాయ సిద్ధమైన వ్యవసాయ విధానాలకు స్వస్తిచెప్పడమే వ్యవసాయ అధి పోత్పత్తికి మూలం కాబూదన్నారు.

వ్యవసాయరంగంలో సాంకేతికంగా విప్లవాత్మకమైన మార్పులు తేవడం ద్వారానే ఆహారావసరాలనుపరిష్కరించవీలవుతుందన్నారు.

జాతీయ అభివృద్ధిమండలి అధ్యక్షుడు డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తి వృద్ధికి తమవంతు పరిశీలనలు పరిశోధనలు జరుపదగు విధానాలు సూచించేందుకై కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా కోరారు.

తమ సంస్థపై చెయ్యబడిన విమర్శలను సమాధానమిస్తూ తమ ఆర్థిక స్తోమతు స్వల్పమని, కాగా సమాజ వికాసాభివృద్ధి శాఖ ఒక్కటే పనిచేస్తున్నదని చెప్పారు.

అధునిక వ్యవసాయ విధానాలకు రైతులు ఎందుకు సుముఖంగాలేరో పరిశీలించ దగునని చెప్పారు.

కేంద్ర పారిశ్రామికశాఖ ఉపమంత్రి శ్రీ బి. మిశ్రా తమ ప్రసంగంలో చిన్న పరిశ్రమల పట్ల అధిక శ్రద్ధను జూపవలసిన అగత్యాన్ని వివరించారు

భారత్‌లోని అమెరికా సహాయసంస్థ డైరక్టర్ శ్రీ సి. టైలర్‌వుడ్ ఉత్పత్తి ఉద్యమంపై తాముతీసిన రెండు చలనచిత్రాలను డాక్టర్ లోకనాథన్‌కు బహూకరించారు

కల్యాణి రిజర్వాయరు ద్వారా తిరుపతికి నీటిసప్లయి

మంత్రి ఆలపాటి సూచన: దేవస్థానం, పురపాలక సంఘాలతో చర్చలు

(స్వకీయ విలేఖరి) తిరుపతి, జూలై 28:

"170 లక్షల రూపాయలు ఖర్చుకాగల కల్యాణి రిజర్వాయరు పథకం మినహా తిరుపతి-తిరుమలలో నీటి సప్లయి సమస్యను పరిష్కరించగల పథకం మరేదీ లేదు"అని పురపాలకసంఘాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు నే డిచ్చట పత్రికావిలేఖరులకు చెప్పారు.

తిరుమలకు రోజూ వేలకొద్దిమంది యాత్రికులు వస్తున్నందున, తిరుపతిలో విశ్వవిద్యాలయం, అనేక కళాశాలలు ప్రారంభించినందున నీటిసప్లయి అవసరాలు పెరుగుతున్నవన్నారు.

40 లక్షల రూపాయలతో తిరుమలలో నిర్మించిన గోగర్భం రిజర్వాయరు వల్ల ఇప్పటి అవసరాలు తీరడంలేదు. విశ్వవిద్యాలయానికి స్వతంత్రంగావున్న నీళ్ళట్లుకూడా సరిపోవడంలేదు. కనుక కల్యాణిప్రాజెక్టు పథకం అమలుజరపడం ఒక్కటే మార్గం. దీనిఖర్చును దేవస్థానం వారు తిరుపతి పురపాలకసంఘంవారు, వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు రోజువారీ నీటి అవసరాల నిష్పత్తిలో (విశ్వవిద్యాలయానికి 10 లక్షల గ్యాలనులు, తిరుమలకి 16 లక్షల గ్యాలనులు, పురపాలకసంఘానికి 32 లక్షల గ్యాలనులు) భరించాలనికూడా మంత్రి శ్రీ ఆలపాటి సూచించారు.

ఇందుకు సంబంధించిన విషయాలనుగురించి ఆయన పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ గురవారెడ్డి, దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ నరసింగరావు, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ నాదమునిరెడ్డి ప్రభృతులతో చర్చించారు. పురపాలకసంఘం వాటాకు వచ్చే 40 లక్షల రూపాయలకు అయిదేళ్ళు వడ్డీలేకుండాను, ఆ తర్వాత 40 వాయిదాలమీద చెల్లించుకొనే పద్ధతిని దేవస్థానంనుంచి అప్పుగా ఇప్పించాలని చెయిర్మన్ శ్రీ గురవారెడ్డిగారు మంత్రిని విజ్ఞప్తిచేశారు. దేవస్థానం ధర్మకర్తలపంపుత్వరలో సమావేశమై ఈ పథకం సంగతి చర్చించగలదని దాని నిర్ణయం మీదనే ఈ పథకం భవితవ్యం ఆధారపడిఉందని తెలుస్తున్నది.

ఢిల్లీలో జనసంఘంవారి నిరాహారదీక్ష

న్యూఢిల్లీ జూలై 28: ధరల సమస్యను పురస్కరించుకొని జనసంఘం కార్యకర్తలు దాదాపు 600 మంది నేడు ఇచ్చట నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ నిరాహారదీక్ష 24 గంటలపాటు జరుగుతుంది.

మాస్కోలో బట్లర్

లావోస్‌పై రష్యా సహకారంకోసం కృషి

మాస్కో, జూలై 28: లావోస్ తాటస్థ్యాన్ని కాపాడటంలో రష్యా తన బాధ్యతను విడనాడకుండాచేయటానికి ప్రయత్నిస్తామని బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆర్. ఎ. బట్లర్ అన్నారు.

సోవియట్ నాయకులతో సంప్రతింపులకై 5 రోజులపాటు ఇక్కడ ఉండటానికి శ్రీ బట్లర్ నిన్ననిక్కడకు వచ్చారు.

లావోస్ విషయం చర్చించేందుకు జెనీవా సమావేశంలాంటిది మళ్ళీ జరగాలని రష్యా కోరటం. అందుకు అంగీకారంరాకపోతే సహాధ్యక్షత్వాన్ని వదులుకొంటానని గర్వితంగా సూచించటం, ఈ రెండింటినీ పురస్కరించుకొని శ్రీ బట్లర్ పై అభిప్రాయం వెల్లడించారు. రష్యా బ్రిటన్‌తో సహాధ్యక్షత్వాన్ని వహించటం అందరికీ ప్రయోజనకరంగా వున్నదనీ, లావోస్‌లో శాంతిని కాపాడటానికి తోడ్పడిందనీ ఆయన అన్నారు. ఇవ్వాళ్ల మధ్యాహ్నం (భారత కాలమానప్రకారం) 1-30 కు బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ బట్లర్ సోవియట్ ప్రధానమంత్రి శ్రీ క్రుశ్చేవ్‌ను కలుసుకున్నారు.

లావోస్‌పై 14 దేశాల సమావేశంగురించి తాము కొన్ని ప్రతిపాదనలు చేయబోతున్నారనీ అయితే వెంటనే ఫలితాలను ఆశించరాదనీకూడా ఆయన అన్నారు.

బ్రిటన్ మాదించబోయేది వెంటనే పోరు విరమణ, సోషెట్‌లావోసేనల ఉపసంహారమేనని పాశ్చాత్యవర్గాలవారు అన్నారు.

తక్కువ వెలతో హెచ్చు నిచ్చునది యీ సిగరెట్టే



25 న.పై. 10 కు
50 న.పై. 20 కు

విప్పుము
చూడుము
రుచిచూడుము
నిశ్చయించుము

కాళ్ళాపా తాపా నిచ్చు యీ సిగరెట్ల పేకెట్టును.

ఈ శ్రేష్ఠ మిశ్రమ మగు నువర్ణ వర్జీనియా పొగాకు కొక్కపాడి.

మేలైన దీని పొగను.

హెచ్చు ఖరీదుగల సిగరెట్లతో పీటిని పోల్చి పీటి విలువను.

ACI-NTN-34-ఆం

జాతీయ జీవితంలో బిన్నీ


బాగా మన్నే సూపా, స్కూలు యూనిఫారములకు అందంగా ఉంటుంది.

బిన్నలు పెద్దలు శ్రీలందరకు సుందరమైన ఫియస్టా పాప్లిన్.

'పెరిలీన్'/ ఊలు కలిసిన బిన్నీవారి వార్పిట్టని దరించండి చిరస్థాయిగా ఉండే ప్రతిష్ఠకు.

గౌరవనీయులు వాడతారు. బిన్నీవారి వెస్ట్ మినిస్టర్ 'పెరిలీన్' నూలు సూటింగు.

ప్రతి సవంత్సరము బిన్నీ సంస్థము ఈ క్రింది 8½ కోట్ల మీటర్లకు పైబడిన బట్టను ఉత్పత్తిచేసి అమ్ముతూంది:	
నూలు వర్జింగులు	పేపెయిర్, గ్రాండెల్లా, అస్ట్రా, డబుల్ డైమండ్, కాకొరిన్, న్యూరెల్లా, విస్కా మరియు వారిదే
నూలు సూటింగులు	కాన్సుల్, గాబెర్డీన్ (డ్రెస్, WB 275 X, మీడియమ్, సైడ్, ఇతర బస్సూదులు మరియు టొరెస్టా
మడతలు నలగని బట్టమరియు సూటింగు	ఫియస్టా, హానవా, అర్జెరిన్, పెరెగ్రిటీ మరియు పెడిగ్రీ
బర్లీన్(డ్రెస్‌పై) ఇల్లలు	సన్‌టైల్
ఊల్/నూలు	కాట్స్‌వాల్ మరియు ఆంగోలా
'పెరిలీన్'/నూలు	వెస్ట్ మినిస్టర్ సూటింగ్
'పెరిలీన్'/ఊల్	వారిస్టీ సూటింగ్
అస్పష్టమైన శిల్కులా	బ్రాడ్, పవాసి, మెత్తని శిల్కు, పాట్ శిల్కు మరియు తిరుగవేసి కట్టగల శిల్కు పీలలు, పర్దింగులు, సూటింగులు, దోవతులు మరియు అంగవస్త్రములు
ఇంట్లో ఉపయోగపడు బట్ట	దుప్పట్లు, పెర్రిటపర్సీ, హాక్సిబాక్ టవలింగ్ మరియు నర్సిమెట్టులు
పొదారణ ఉపయోగానికి బట్టలు	తెలుపు రేగుబడిన, కాకీ మరియు రంగు డ్రిల్లులు, సెల్యులర్ మరియు డాబీ పర్దింగులు, కేనమెంట్ బట్ట, కేబిల్ కార్డ్, బెడ్‌షీట్‌కార్డ్, న్యూవా లాంగ్‌క్లాత్, H9 దుప్పట్లు మరియు కాన్వాసు
బనీటెక్స్ చేసిన బట్టలు	పర్దింగులు, సూటింగులు, పీలలు, లుంగీలు, స్పర్ శిల్కు, తువ్వాళ్లు, ప్రక్క దుప్పట్లు, పర్నిషింగ్ ఫాబ్రిక్స్‌లు, బట్ట గుడ్డలు, న్యూటెక్స్, కేనమెంట్ బట్ట, మ్యాటీ మరియు ఎన్నో ఇతర రకాలు

BINNY'S FABRICS
BINNY & CO. LIMITED, MADRAS

అనుమతింపబడి ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద మీకు కావలసిన బిన్నీ బట్టలను కంట్రోలు దరలకు కొనండి.

గమనిక: జాగ్రత్తగా ఉతకటం బట్టకు, రంగుకు రక్ష - బట్టలను ఉడకపెట్టవద్దు రెంటికి అపాయము.

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
ది టెంగుకూడు ఉల్లెన్, కాటన్ & శిల్కు మిల్స్ కంపెనీ లి.
బిన్నీ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారి అంగసంస్థలు

బనీటెక్స్ కోయంబత్తూరు చీరల సౌందర్య సంపదను మోహిస్తాయి.


సుఖవాయకమైన జీవితానికి కాన్సుల్ కాటన్ డ్రెస్ మరియు డబుల్ డైమండ్ పర్దింగు.

బిన్నీ—బట్టలకు పెట్టినది పేరు

బనీటెక్స్ చేసిన బట్టలు విశిష్టతకు బిన్నీ సాంప్రదాయాన్ని అనుసరించి ఉంటాయి

మీకు తెలుసా?

గత 4 సంవత్సరాలలో ప్రత్తి మిల్లు పరిశ్రమ సరాసరి సాలీనా 56.5 కోట్లు దూసాయలు విలువగల విదేశీ మారకాన్ని గడించింది.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 4270